వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 27 మే 2023

శ్రీ భద్రకాళి సమేత వీరభద్రాలయంలో ఘనంగా రాహుకాల పూజలు

రాయచోటి టౌన్, మే 26ప్రభాతవార్త:

పట్టణంలోని భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో శుక్రవారం రాహుకాల పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మెన్ పోలంరెడ్డి విజయమ్మ, ఆలయ ఈవో డి.డి.రమణారెడ్డిల ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు క్రిష్ణయ్య స్వాములు శ్రీ భద్రకాళి అమ్మవారికి వివిద రకాల పుష్పాలు, పట్టు వస్త్రాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం రాయచోటి పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన మహిళ భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి వచ్చి భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో రాహుకాల పూజలను చేపట్టారు. ఈ సందర్భంగా రావుకాల పూజల విశిష్టత గురించి అర్చకులు భక్తులకు తెలియయజేసి తీర్థప్రసాదాలను అందజేశారు.

భార్య పుట్టింటి నుంచి రాలేదని సెల్‌టవర్ ఎక్కిన భర్త



సెల్‌టవర్ ఎక్కిన క్రిష్ణమూర్తి

మదనపల్లెక్రైం, మే 26 ప్రభాతవార్త :

భార్య, భర్తను వదిలి పుట్టింటికి వెళ్లి తిరిగిరాకపోవటంతో భర్త సెల్ టవర్ ఎక్కి దూకేస్తానంటూ బెదిరింపులకు పాల్పడిన సంఘటన శుక్రవారం మదనపల్లె మండలంలో జరిగింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలంకు చేరుకుని అతనితో చర్చించి కిందికి దింపారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. మదనపల్లె రూరల్ మండలం పాలెంకొండకు చెందిన క్రిష్ణమూర్తి, టేకులపాళ్యేంకు చెందిన చంద్రకళను వివాహం చేసుకున్నాడు. ఈ దంపతులకు ఇద్దరు కుమార్తెలు వున్నారు. క్రిష్ణమూర్తి మద్యంకు బానిసై భార్యబిడ్డలను పట్టించుకోవటం మానేశాడు. దీంతో చంద్రకళ వారం రోజుల క్రితం బిడ్డలను తీసుకుని పుట్టింటికి వెళ్లిపోయింది. భార్యను తిరిగిరావాలని క్రిష్ణమూర్తి పలుమార్లు విన్నవించినా రాకపోవటంతో శుక్రవారం ఉదయం సిటిఎం క్రాస్ సోమలగడ్డ వద్ద సెల్‌టవర్ ఎక్కి దూకేస్తానంటూ హల్‌చల్ చేశాడు. స్థానికులు గమనించి రూరల్ పోలీసులకు సమాచారం ఇవ్వటంతో పోలీసులు సంఘటనా స్థలంకు చేరుకుని క్రిష్ణమూర్తితో చర్చించారు. భార్యబిడ్డలను పిలిపిస్తామని హామీ ఇవ్వటంతో క్రిష్ణమూర్తి కిందికి దిగాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పెండింగ్ కేసులు త్వరితగతిన పూర్తి చేయాలి

- ఎస్పీ గంగాధర్ రావు

రాయచోటి, మే 26ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లాలో పోలీసు స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసులు అన్నింటిని త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ గంగాధర్‌రావు పోలీసు అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ రహదారి భద్రత విషయాలపై తీసుకుంటున్న చర్యలు జాగ్రత్త గురించి సుదీర్ఘంగా చర్చించారు. అలాగే నాన్ బెయిలబుల్ వారెంట్స్‌కు గల కారణాలు తెలుసుకొని సబ్ డివిజనల్ పరిధిలో ఒక ప్రత్యేక బృంధాన్ని ఏర్పాటు చేసి పూర్తి చేయాలని ఎస్పీ ఆదేశించారు. చీటింగ్ కేసులకు సంబంధించిన ప్రతి కేసు ఫైల్‌ను స్వయంగా క్షుణ్ణంగా పరిశీలించి పోలీసు అధికారులు దర్యాప్తు చేసిన విధానాన్ని పరిశీలించి ఆ కేసులు పెండింగ్ లో ఉండటం గల కారణాలు తెలుసుకొని అలాంటి కేసులను వేగవంతంగా దర్యాప్తు చేయడానికి తీసుకోవాల్సిన చర్యలను ఎస్పీ తెలియజేశారు. అలాగే అక్రమ రవాణా, నిరోధానికి మట్కా, క్రికెట్ బెట్టింగ్, జూదం తదితర అసాంఘిక కార్యక్ర మాలపై ఉక్కుపాదం మోపాలన్నారు. అనంతరం జిల్లాలో ఇటీవల కాలంలో వివిధ కేసుల్లో అత్యుత్తమ సేవలను అందించిన జిల్లా పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ గంగాధర్‌రావు పత్రాలు

మట్టిని తరలించేందుకు అక్రమ వసూళ్ళు

సాయిబాబా గుడి సమీపంలో త్రవ్వకాలు
అనుమతి లేకుండా ఇష్టానుసారంగా మట్టి తరలింపు
ఆర్డీవోకు ఫిర్యాదుల వెల్లువ - స్థానిక అధికారుల నిర్లక్ష్యం
రెవిన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్లు, జేసీబి

బద్వేలు, మే 26 ప్రభాతవార్త :

పట్టణంలో మట్టిని తరలించేందుకు అక్రమ తవ్వకాలు రోజు రోజుకూ పెరిగి పోతున్నాయి. గతంలో ఆర్డీవో మట్టి తరలింపు పై ఆంక్షలు విధించినప్పటికీ వాటిని బేఖాతరు చేస్తూ ఇష్టానుసారంగా తవ్వకాలను ముమ్మరం చేశారు. చాప కింద నీరులా ఏదో ఒక ప్రాంతంలో మట్టిని త్రవ్వుతూ గతంలో ఉన్న రేట్ల కంటే అధిక రేట్లకు విక్రయిస్తూ ప్రజల నుండి సొమ్ము వసూలు చేస్తున్నారు. ఎక్కడే గానీ మట్టి తరలింపు జరగకూడదని, అనుమతి తీసుకొని మట్టిని తరలించాలని అధికారులు ఆదేశించినప్పటికీ నిత్యం మట్టి తవ్వకాలు జరుగుతూనే ఉన్నాయి. కొండకు చిల్లులు వేయడమా? లేక ఊరు శివారులో ఉన్న ప్రాంతాల్లో మట్టి తవ్వకాలు జరపడమా? అనేది యధాతథంగా మారింది. ఈ మధ్య కాలంలో అధికారులు మౌనంగా ఉండడంతో తవ్వకాలు ఎక్కువై మట్టిని ఇష్టానుసారంగా తరలిస్తున్నారు. ఇదిలా ఉంటే మట్టి తవ్వకాలకు అనుమతులిచ్చారని ఒక వ్యక్తి ఒక ట్రాక్టర్‌కు 250 రూపాయలు వంతున వసూలు చేస్తున్నట్లు సమాచారం. వారు అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్న వ్యవహారం బయటపడింది. ట్రాక్టర్, టిప్పర్ యజమానుల నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తుండడంతో వారు ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. మైనింగ్ నుండి అనుమతులు తెచ్చామని, మట్టి తోలుకునేందుకు అధికారులు అనుమతి ఇచ్చారని చెప్పుకుంటూ అక్రమ వసూళ్ళకు పాల్పడడంపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఆర్డీవో ఫిర్యాదు మేరకు స్థానిక రెవిన్యూ అధికారులు సాయిబాబా గుడి సమీపంలో మట్టిని తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను, మట్టిని తోలుతున్న జేసీబీని స్వాధీనం చేసుకున్నారు. ఈ మధ్య కాలంలో ఇష్టానుసారంగా మట్టి తోలకాలు రోజు రోజుకూ పెరిగిపోతుండడంతో స్థానిక అధికారులు కూడా గాలికి వదిలేయడంతో పేట్రేగిపోయారు. ఇది గమనించిన కొంత మంది వ్యక్తులు అక్రమ వసూళ్ళకు పాల్పడిన నేపథ్యంలో విషయాలు బయటపడ్డాయి. చాలా రోజులుగా ఈ వ్యవహారం జరుగుతుందని, ట్రాక్టర్, టిప్పర్ యజమానులు ఆ వ్యక్తి బాధలు భరించలేక డబ్బులు ఇవ్వలేక ఫిర్యాదు చేయడంతో తవ్వకాలు బయటపడ్డాయి. మట్టికి అనుమతులు తీసుకొని తరలించాలి తప్ప, ఇష్టారాజ్యంగా ఎక్కడే పడితే అక్కడ తవ్వకాలు చేయకూడదని తెలిసినా కూడా అలా చేయడంపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రెవిన్యూ అధికారుల తీరుపై మండిపడినట్లు సమాచారం. సిబ్బంది నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనపడుతుందని తెలుస్తుంది. చీమ చిటుక్కుమంటే బయటపెట్టే రెవిన్యూ సిబ్బంది ఇన్ని రోజులుగా మట్టి తవ్వకాలు జరుగుతున్నా, తరలిస్తున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని మండి పడుతున్నారు. ఏది ఏమైనా అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్న వారిపై నిఘా పెట్టినట్లు తెలిసింది.

రైతన్నకు వెన్నుదన్నుగా జగన్ ప్రభుత్వం

- చిట్లూరు రైతు భరోసా కేంద్రంలో వేరుశనగ విత్తన పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రామాపురం, మే 26ప్రభాతవార్త:

రైతన్నకు వెన్నుదున్నుగా జగన ప్రభుత్వం నిలిచిందని వైఎస్సార్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రామాపురం మండలంలోని చిట్లూరు వైఎస్సార్ రైతు భరోసా కేంద్రంలో సబ్సిడీ వేరుశనగ విత్తన పంపిణీ ప్రార ంభ కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు వైఎస్సార్ రైతు భరోసా కేంద్రంలో నాణ్యమైన, నమ్మదగిన వేరుశ విత్తనాలను ప్రభుత్వం సబ్సిడీతో ఖరీఫ్ సీజన్‌లో ముందస్తుగానే అందిస్తున్నారన్నారు. 40 శాతం సబ్సిడీతో 30 కిలోల నారాయణి కరం రూ. 1773, కె 6 రకం 1675కు అందిస్తారన్నారు. అవసరమైన రైతులు సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యవసాయ శాఖాధికారులు, సిబ్బంది ముందస్తు ప్రణాళికలతో రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి, విత్తన పంపిణీ సజావుగా జరిగేలా కృషి చేయాలన్నారు. ప్రభుత్వం అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించిందన్నారు. ఈ ఏడాది 42 కిలోల నారాయణి వేరుశనగ రకం రూ.3800 వరకు దర పలికిందన్నారు. పంటసాగు చేసే రైతుకు నాణ్యమైన విత్తనం దొరుకుతోందన్నారు. ప్రభుత్వ చర్యలతోనూ, మినిమం సపోర్ట్ ప్రైస్‌తో లక్ష్యానికి మించి వేరుశనగ పంట సాగయ్యే సూచనలు కనిపిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి, మండల కన్వీనర్ గడికోట జనార్ధన్‌రెడ్డి, జడ్పీటిసి మాసన వెంకటరమణ, మార్కెట్ కమిటీ చైర్మెన్ కర్ణపు విశ్వనాథరెడ్డి, ఏవో నాగమణి, హర్టీకల్చర్ అధికారిణి నాగమణి, వైస్ ఎంపిపిలు రవిశంకర్, నారాయణరెడ్డి, చలమారెడ్డి, విశ్వనాథరెడ్డి, రామసుబ్బారెడ్డి, పడిగేల శ్రీనివాసులు, షబ్బీర్, వెంకట రమణ, నరసింహులు, భద్రయ్య, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య క్షేమమే ముఖ్యమంత్రి ధ్యేయం

పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ
ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా

కడప, మే 26 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రజల ఆరోగ్య క్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రధాన ధ్యేయం... అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎన్.బీ. అంజాద్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం నగరంలో తన క్యాంపు కార్యాలయంలో.. అనారోగ్య కారణాలతో ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న నగరానికి చెందిన గండికోట హరిణికి రూ.1,00,000లు, పెద్దపోగు అక్షయ్ యువరాజ్‌కు రూ.6,00,000లు, తిరుపతి శ్రీరాములుకు రూ.7,00,000లు, షేక్ తహీరా కి రూ.7,00,000 ల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను వారి కుటుంబ సభ్యులకు ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా అందజేశారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా మాట్లాడుతూ తన నియోజకవర్గ ప్రజల ఆరోగ్య సమస్యలను తెలుసుకుంటూ ఆరోగ్య సమస్యలతో.. ఖరీదైన వైద్య సదుపాయాలు పొందలేని వారికి సీఎం రిలీఫ్ ఫండ్ కోసం రాష్ట్ర ముఖ్యమంత్రికి విన్నవించడం జరుగుతోందన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి కూడా వెంటనే స్పందించి ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రధాన ధ్యేయంగా సహకరిస్తున్నారన్నారు. పలువురికి అత్యధికంగా ఏడు లక్షల రూపాయల వరకు ఆర్థిక సాయం అందివ్వడం.. ముఖ్యమంత్రి దాతృత్వానికి నిదర్శనం అన్నారు. గతంలో ఈ ముఖ్యమంత్రి కూడా పేద ప్రజల ఆరోగ్యం కోసం ఇంతటి సాయం అందించలేదన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు, కార్పొరేటర్లు, సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

అధికారులను ఆదేశించిన జాయింట్ కలెక్టర్

రాయచోటి, మే 26 ప్రభాతవార్త :

రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు, రవాణాశాఖ పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని జేసి ఛాంబర్ లో రోడ్డు భద్రతా కమిటీతో రోడ్డు ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన భద్రతా చర్యలను వివిధ శాఖాధికారులతో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ ఏటా రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతుండటంతో పాటు క్షతగాత్రులు, మృత్యువాత పడుతుండడం బాధాకరమన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తగు చర్యలతో పాటు ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చన్నారు. ఆ కుటుంబాలు రోడ్డున పడకుండా నివారించగిలిన వారమవుతమన్నారు. రోడ్డు ప్రమాదానికి ప్రధాన కారణాలు అధికంగా మలుపులు ఉండడం, ప్రమాద హెచ్చరికలు, స్పీడ్ నియంత్రిక సూచికలు, అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం, యూటర్న్ మలుపులు కనిపించక పోవడం, డ్రైవర్ల తప్పిదాలు, మద్యం సేవించి నడపడం, హెల్మెట్ పెట్టుకోక పోవడంతోనే జరుగుతున్నాయన్నారు. ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రత కమిటీలోని ప్రభుత్వ శాఖలన్నీ సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబందనలు పాటించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదాల బ్లాక్ స్పాట్ ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు, స్టడ్స్, కల్వర్టులు, అండర్ పాస్‌ల వద్ద రేడియం స్టిక్కర్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. పోలీసు, రవాణాశాఖ పక్కా ప్రణాళికతో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాదాలు జరిగే స్థలాన్ని గుర్తించి అక్కడ కనీస భద్రత చర్యలు చేపట్టలన్నారు. ఈ సంవత్సరం ఏప్రిల్ నెల 1వ తేదీ నుంచి 30వ తేది వరకు 34 మంది ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు. 53 మందికి గాయాలు అయ్యాయన్నారు. ఇకమీదట రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా చేపట్టవలసిన చర్యల పై నివేదిక రూపొందించాలని ఆదేశించారు.ఈ సమీక్షలో డిస్ట్రిక్ ట్రాన్స్‌పోర్ట్ అధికారిణి శాంతకుమారి, అదనపు ఎస్పీ డాక్టర్ రాజ్ కమల్, రాయచోటి ఆర్ డిఓ రంగస్వామి, ఆర్టీసీ, ఆర్‌అండ్‌బీ, జాతీయ రహదారుల ఇంజనీరింగ్ అధికారులు, పోలీసు, వైద్య ఆరోగ్యశాఖాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బదిలీలు మొదలు.. గుండెల్లో గుబులు

ఉద్యోగుల పైరవీలు.. లక్షల్లో బేరాలు



రాజంపేట, మే 26 ప్రభాతవార్త :

గత కొద్దిరోజుల నుంచి ప్రభుత్వం అన్ని శాఖలలో బదిలీలు చెప్పటింది. దీంతో ఉద్యోగుల గుండెలో గుబులు మొదలయింది. తిన మరిగిన కోడి ఇళ్ళు వదలి వెళ్ళదన్న చందంగా, అక్రమంగా పనులు చేసి ప్రజల నుంచి లక్షలు దండుకొంటున్న వారి పరిస్థితులు అయో మయంగా తయారైనట్లు తెలుస్తుంది. దీంతో ఉన్న చోటును ఎంత ఖర్చు అయినా వదలకూడదని కొందరు, ఎలాగైనా అక్కడున్న వారిని లేపి అక్కడికి వెళ్లాలని మరికొందరు పోటీలు పడుతున్నట్లు తెలుస్తుంది. బదీలీలు, పదోన్నతులు బేరసారాలు లక్షలోనే పలుకు తున్నట్లు తెలుస్తుంది. ప్రధానంగా రెవిన్యూ, పోలీస్, మండల పరిషత్ శాఖలలో పని చేసే అధికారులు, కిందిస్తాయి ఉద్యోగుల పైరవీలైతే అంతా, ఇంతా కాదు. అన్నమయ్య జిల్లా, రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గంలో పని చేసే పోలీస్, రెవిన్యూ శాఖలలో పనిచేసే ఓ స్థాయి అధికారుల పైరవీలు ఉన్నచోటే ఉండేందుకు ఎన్ని లక్షలు అయినా రాజకీయంగా గాని, ప్రభుత్వస్థాయి పెద్ద, పెద్ద, అధికారులుకు ఇచ్చేందు వెనుకాడడం లేదని తెలుస్తుంది. ఎన్ని లక్షలు ఐతే ఏమి ఇక్కడ దోచుకున్నదే కదా మన సొమ్ము ఇంట్లో తేలేదు కదా ఇక్కడే ఉంటే మనం పెట్టే ఖర్చు గట్టిగా ఆరు నెలలో సంపాదిస్తాం కదా, అదే బదిలీ అయితే ఎక్కడ వేస్తారో అక్కడ ఎలా ఉంటుందో తెలియదు. మనం ఉన్న చోటే ఉంటే మన చుట్టు అన్ని ఆదాయ వనరులు సరి చేసి పెట్టుకున్నామనే ధోరణిలో ఉన్నారు. వీరి పరిస్థితి ఇలా ఉంటే రెవిన్యూ శాఖలలో ఇంచార్జి తహసీల్దార్‌లుగా పని చేసే డి.టి. లా పరిస్థితి మరీ భయంకరంగా ఉంది. వీరైతే మరీ దారుణంగా తహసీల్దార్ సీట్లోనే ఉండేందుకు చేస్తున్న పైరవీలైతే చెప్పను తరంకావడం లేనట్లు తెలుస్తుంది. ఎంతైనా ఇస్తాం తహసీల్దార్ లను నియమించకుండా మమ్ములనే కొనసాగించమని పోటీలు పడి పనిచేసే రాజకీయ నాయకులు కుగాని, పెద్ద స్థాయి అధికారులకు ఎన్ని లక్షలైన కుమ్మరించేందుకు సిద్ధం అవుతున్నారంటే ఇంచార్జి తహసీల్దార్ లుగా ఉండి వారు సంపాధించిన అక్రమ సంపాదన వారు పడే పోటీలు, పైరవీలలోనే తెలుస్తుంది. ఇక పోలీసు శాఖ కు వస్తే నాలుగైదు సంవత్సరాలనుండి తిష్ట వేసిన అధికారులు రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం లో ఉంటూనే ఇంకా ఉండేందుకు అనేక రకాల రాజకీయ పలుకు బడులు ఉపయోగించుడం దారుణం ప్రభుత్వం ముందస్తు ఎన్నికల దృష్ట్యా బదిలీలు చేపడుతున్న ట్లు తెలుస్తుంది. దీంతో దీర్ఘకాలంగా ఉన్నవారినే కాకుండా, ఇటీవల బదిలీ అయిన వారిని కూడా అడ్మినిస్ట్రేషన్ గ్రౌండ్ కింద బదిలీలు చేయనున్నట్లు తెలుస్తుంది. దీంతో అందరి గుండెలో గుబులు మొదలయింది. అన్ని రకాలుగా అక్రమంగా సంపాధించి పుష్కలంగా వున్నవారు ఎంతైనా పోసి పలుకు బడులు ఉపయోగించు కొంటారు. నీతి, నిజాయితీగా పనిచేసిన పలుకు బడులు లేని వారు పనిషమెంట్ లు అనుభవించక తప్పదనే ఆలోచనలో పడ్డారు.

శ్రీసంజీవరాయస్వామిని దర్శించుకున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి

రాజుపాళెం,మే26,ప్రభాతవార్త.

మండల పరిధిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలోని శ్రీసంజీవరాయస్వామిని దర్శించుకొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాసఆంజనేయమూర్తి దంపతులు, న్యామూర్తి దంపతులను ఆలయ సాంప్రదాయపద్ధతిలో వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ కమిటి చేర్మెన్ విజయలక్ష్మీ,ఇఒ నరసయ్య పట్టువస్త్రాలు సమర్పించి,శ్రీవెల్లాల సంజీవరాయస్వామి జ్ఞాపికను న్యామూర్తి దంపతులకు బహుకరించారు.పండితులు ఆలమ విశిష్టతను,స్వామివారి మహత్యంను వారికి వివించారు. ఈ కార్యక్రమంలో బలరామిరెడ్డి, ఆలయ పండితులు,తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

రైతుబజారు నిర్మాణాలను పరిశీలిస్తున్న ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి

పులివెందుల రూరల్, మే 26, ప్రభాతవార్త ః

పులివెందులలో జరుగుతున్న అభివృద్ధి పనులను మ రింత వేగవంతం చేసి ప్రారంభోత్సవానికి సన్నద్ధం చేయా లని పాడా ప్రత్యేకాధికారి అనీల్‌కుమార్‌రెడ్డి అన్నారు. జులై నెలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పులివెందుల నియోజకవర్గంలో పర్యటిస్తారన్నారు. ఇందులో భాగంగా బ్రాహ్మణపల్లె పరిధిలో ఏర్పాటు చేస్తున్న శీతల గిడ్డంగుల ను, మున్సిపాలిటీ పరిధిలో ప్రారంభించబోతున్న కార్యాలయాల సముదాయాన్ని, మార్కెట్‌యార్డు పరిధిలో ప్రభుత్వ ప్రారంభోత్సవం నాటికి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

రహదారుల భద్రత కోసం పటిష్టమైన చర్యలు చేపట్టాలి

రహదారుల భద్రతా సమన్వయ కమిటి సమావేశంలో కలెక్టర్

కడప, మే 26 ప్రభాతవార్త :

ప్రజల ప్రాణ భద్రత.. మనందరి సామాజిక బాధ్యత అని, ఆ దిశగా జిల్లాలో రహదారుల భద్రత కోసం పటిష్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ విజయ్ రామరాజు సంబందిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన హాలులో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధ్యక్షతన జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అత్యధిక శాతం రోడ్డు ప్రమాదాల కారణంగానే.. ప్రజల ప్రాణాలు కోల్పోవడం జరుగుతోందన్నారు. జనాభాతో పాటు వాహనాల వినియోగం కూడా పెరుగుతున్న నేపథ్యంలో రవాణా శాఖ, అనుబంధ శాఖల అధికారులు రహదారుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి వాహన ప్రమాదాలను అరికట్టే దిశగా భద్రత చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా వచ్చే నెలలో పాఠశాలలు, కళాశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో అన్ని విద్యాసంస్థలకు సంబందించిన వాహనాల కండీషన్ ను తనిఖీ చేసి.. ఫిట్ నెస్ బాగుంటేనే.. నిర్వహణకు అనుమతించాలని రవాణా శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. వాహనాలు రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా వున్న ప్రాంతాల్లో బ్యారికెడ్, స్టాపర్స్, ప్రమాద సంకేత సూచికలను పొందుపరచాలని పోలీస్ మరియు ఇంజనీరింగ్ అధికారులని ఆదేశించారు. ముఖ్యంగా స్కూల్స్ వద్ద స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే ప్రతి పెట్రోల్ బాంక్ వద్ద, అన్ని ప్రధాన వాణిజ్య సముదాయాలు, వాణిజ్య జంక్షన్ల వద్ద, అన్ని డ్రగ్ స్టోర్ల వద్ద సిసి కెమేరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. రోడ్ సేఫ్టీ కమిటీలో సమన్వయం అయిన శాఖల వారీగా.. రహదారులపై గత నెలలో జరిగిన ప్రమాదాలను విశ్లేషించి, వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలను వివరించారు. అన్ని మున్సిపాలిటీల పరిధిలో.. రోడ్ సైడ్ డంపింగ్ చర్యలను పూర్తిగా అరికట్టాలన్నారు. జిల్లాలో ఎన్ఫోర్స్ మెంట్ చర్యలను మరింత కఠినతరం చేయాలని.. అతివేగం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, హెల్మెట్ లేకుండా వాహనం నడపడం, బస్సులు, ఇతర వాహనాలలో అధిక లోడుతో సరుకు, ఇతర సామగ్రి రవాణా చేసే వారిపై.. కఠిన చర్యలు తీసుకోవలసిందిగా రవాణ శాఖ అధికారులను ఆదేశించారు. అనధికారికంగా జాతీయ రహదారుల్లో ఎక్కడా కూడా రోడ్డు పక్కన వాహనాలు ఆగకూడదన్నారు. ప్రతి రహదారి మలుపు వద్ద సూచిక బోర్డులు ఖచ్చితంగా ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా.. యువతకు బైకులు, కార్లను ఇచ్చే తల్లిదండ్రులు కూడా.. అతి వేగం, రోడ్లపై బాధ్యతగా డ్రైవింగ్ చేయాలని సూచిస్తూ.. రోడ్డు భద్రతా, ప్రమాదాలను అరికట్టడంలో తల్లిదండ్రులు సామాజిక బాధ్యతను స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, ఏ ఎస్పీ తుషార్ డూడీ, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కమిటీ మెంబర్లు.. ఆర్టిఓ, ఇంచార్జి డిటిసి సుశీల, ట్రాఫిక్ పోలీసు అధికారులు, ఎంవీఐలు, డి.ఎం.హెచ్.ఓ డా. ఖాదర్ వలీ, డి.సి.హెచ్.ఎస్, రిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్, ఆర్ అ ండ్ బి, విద్యుత్ శాఖల ఎస్.ఈ లు, మున్సిపల్ కమిషనర్లు, నేషనల్ హై వేస్ అధికారులు, రోడ్ సేఫ్టీ డి.ఎస్.పి, ఇరాడ్ జిల్లా కోఆర్డినేటర్, రోడ్డు భద్రత ఎన్.జి.ఓ.ల అధ్యక్షులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రెండువేలనోట్లు ఉన్నాయ్ మార్పిడి చేయండి...కమీషన్ ఇస్తాం

కరెన్సీ చెలామణిలో సతమతమవుతున్న బడాబాబులు
కమీషన్ పేరుతో పేదవానిచుట్టూ వెంపర్లాట

రామసముద్రం, మే 26 ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం ఇటీవల పెద్దనోట్లు (రెండు వేల) నోట్లను రద్దుపరిచిన విషయం తెలిసిందే. అయితే ఆర్‌బిఐ నిబంధనల మేరకు ఒక్కరోజుకు రూ.20వేలు మాత్రమే బ్యాంకులో చెలామణిలోకి తెచ్చేకోవచ్చునని తెలిపింది. దీనిని అనుసరిస్తూనే బడాబాబు లు అధిక కరెన్సీ కలిగిన వారు పేదవారిని వెతుకుతూ రెండువేలనోట్లు ఉన్నాయ్..కమీషన్ ఇస్తాం చెలామణి చేసి ఇవ్వాల్సిందిగా పేద, మధ్య తరగతి వారికి ఎరవేస్తున్నారు. రెండువేల నోట్లు చెలామణిలో బడాబాబులు, రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, రియల్‌ఏస్టేట్ దారులు చెలా మణి చేయాలంటే సతమతమవుతున్నారు. రిజర్వుబ్యాంకు కరెన్సీ నోట్లు చెలామణికి సమయం ఇచ్చినా పెద్దమొత్తంలో ఉండే వారు రోజుకు రూ.20వేలు చొప్పున చెలామణిచేసినా మిగి

అభివృద్ధిపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

మండల సర్వసభ్యసమావేశంలో మండలాధ్యక్షులు ధనలక్ష్మి

గోపవరం,మే 26 ప్రభాతవార్త;

అభివృద్ధిపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందని మండలాధ్యక్షురాలు దనలక్ష్మి అన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్యసమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలందించాలన్నారు.అసైన్ మెంటుకు సంబందించిన పూర్తి వివరాలను తమకు అందచేయులని తాహశీల్దారు దామేదర్‌రెడ్డిని కోరారు.ఎమ్ఎస్ఓ నాగ రాజు, ఎంపి డిఓ హరినారాయణలు మాట్లాడుతూ అధికారులు సమయ పాలన పాటించకుంటే వారిపైన చర్యలు చేపడతామన్నారు.ప్రతి అధికారి వారికి కేటా యించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. అనంతరం ఆయా గ్రామాలలో జరిగే అభివృద్ధి పనుల పై చర్చించారు.పారిశుద్యంపై ఈఓపిఆర్‌డి షేక్ హసీనా ప్రసంగించారు. ఎంఈఓ చెన్నయ్య, విధ్యుత్ శాఖాదికారి చిన్నయ్య, ఆర్‌డబ్లిఎస్ ఏఈ రవితేజా, ఏఓ అరవింద నాయక్, ఏపిఎం శివప్రసాద్,ఏపిఓ విజయమ్మలు పలు అంశాలపై ప్రసంగించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రాంమోహన్‌రెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు సరస్వతమ్మ,రాజేశ్వరి, పిఆర్‌ఏఈ చిట్టి బాబు, డాక్టర్ నర్మద సిహెచ్ఓ గౌస్, కార్యదర్శులు శ్రీనివాసరెడ్డి, వెంకట సుబ్బయ్య, మోషా, విజయ కుమార్, నిఖిత, ఆయా శాఖాదికారులు సిబ్బంది పాల్గొన్నారు.

వీఆర్వో ఇంట విరబూసిన బ్రహ్మకమలాలు

జమ్మలమడుగు, మే 26, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలం కన్నె మడుగు పంచాయతీకి చెందిన కె.రామిగానిపల్లెలోని మండల వీఆర్వోల సంఘం కార్యదర్శి పూజారి వెంకటరమణ ఇంట్లో గురువారం రాత్రి బ్రహ్మకమలాలు విరబూషాయి. ఈ బ్రహ్మ కమలా లు విరబూసిన విషయం తెలుసుకున్న సమీపంలోని పలు గ్రామాల ప్రజలు వీక్షించడానికి తరలిరావడం విశేషం. తమ ఇంట బ్రహ్మకమలాలు వికసించడంతో వీఆర్వో పూజారి వెంకటరమణ కుటుంబం సంతోషంతో ఉబ్బి తబ్బిబ్బయ్యారు.

వాహనాలు వేలం పాట..

ప్రొద్దుటూరు క్రైం, మే 26, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు వన్‌టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో వివిధ నేరాలలో స్వాధీనం చేసుకున్న వాహనాలను ప్రొద్దుటూరు ఏఎస్పీ ప్రేరణ కుమార్ ఆధ్వర్యంలో వేలం నిర్వహించినట్లు వన్‌టౌన్ సీఐ కె.రాజారెడ్డి తెలిపారు. మోటారు బైకులు, టాటా 10 టైర్ల లారీ, టాటా సుమో, టాటా సఫారి కారు తదితర వాహనాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఆర్టీవో అధికారులు నిర్ణయించిన ధర మేరకు శుక్రవారం ప్రొద్దు టూరు వన్‌టౌన్‌లో వేలం పాట నిర్వహించడం జరిగిందన్నారు. వాహనాలను రూ.2.75లక్షలకు పాటదారులు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ ఎస్సై, సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ కమిటీ హాలు నిర్మాణానికి స్థలం కేటాయించాలి

– దళిత నాయకుల డిమాండ్

ఓబులవారిపల్లె, మే 26, ప్రభాతవార్త:

రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాల్లోనూ భారత రాజ్యాంగ నిర్మాత భారత ముద్దుబిడ్డ భారతరత్న బహుజనుల ఆశా జ్యోతి డా.బీఆర్ అంబేద్కర్ కమిటీ హాల్ సంబంధించి స్థలాన్ని కేటాయిం చాలని శుక్రవారం తహసీల్దారు పీర్‌మున్నీకి దళిత నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఎంకేయూ నాయకులు, సీపీఐ నాయకులు, సీపీఐ నాయకులు పందుగొల్ల మణి, నాయకులు, దళిత నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీల కోలాహలం..

తంబళ్లపల్లె, మే 26, ప్రభాతవార్త:

ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథ్‌రెడ్డి ఇచ్చిన పిలుపుతో మండ లంలోని ప్రజా ప్రతినిధులు సూచన లు, ఉపాధి హామీ అధికార యంత్రాం గం కృషితో నేడు తంబళ్ల పల్లె మండలంలో ఎన్నడూ లేని విధంగా ఉపాధి హామీ పనులు ఊపందుకున్నాయి. మండలంలోని 21 పంచా యతీల్లో గత రెండు, మూడు రోజులుగా రికార్డు స్థాయిలో నాలుగు వేల మందికి పైగా కూలీలు ఉపాధి పనులలో పాల్గొ నడం విశేషం. ఓ వైపు వేసవి భగభగలు మండుతున్నా ఉపాధి కూలీలు లెక్క చేయక ఉదయం 5 గంటల నుంచి 9 వరకు, సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు ఉపాధి హామీ కూలీలకు సైతం రోజుకు రూ.270 కూలీ గిట్టుబాటు కావడంతో ఉపాధి పనులు పుంజుకుంట ఎన్నాయి. పంచాయతీలోని గుట్టలు, ప్రభుత్వ భూముల్లో ట్రించీలు, చెరువులు, కుంటలు, చెక్ డ్యాంలు, నీటి పరి వాహక ప్రాంతాలలో కాలువల పనులు జరగ డంతో రాబోయే రోజుల్లో రైతులకు వ్యవసాయాన్ని ఈ కాలువలు ఉపయోగ పడనున్నాయి. ఉపాధి హామీ ఏపీవో రామన్న, టెక్నికల్ అసిస్టెంట్లు నిరంతర పర్యవేక్షణతో ఈ ఉపాధి పనులు ఊపందుకోవడం విశేషం.

ఎస్టిఎఫ్ గోపవరం మండల అధ్యక్షులుగా రవీంద్రా రెడ్డి

బద్వేలు, మే 26 ప్రభాతవార్త :

గోపవరం మండల ఎస్టిఎఫ్ అధ్యక్షులుగా రవీంద్రా రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శిగా సింగసాని పుల్లయ్యను ఉపాధ్యాయులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్ర వారం స్థానిక ఎన్జీవో హోంలో జరిగిన ఎస్టీఎఫ్ బద్వేలు డివిజన్ కార్యవర్గ సమావేశంలో ఎన్నిక నిర్వహించారు. ఎన్నికల పరిశీలకులుగా శ్రీనివాసులు వ్యవహరించారు. ఈ సమావేశానికి ఎస్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రామాంజనేయులు హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ బదిలీలలో ఉన్న సాంకేతిక లోపాలను వెంటనే సవరించి ఉపాధ్యాయులందరికీ న్యాయం చేయాలని, హై స్కూళ్ళలో +2 లో పనిచేసే ఉపాధ్యాయులకు రెండు ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, 2500 రూపాయలు వేతనంతో పనిచేసిన ఉపాధ్యాయులకు వెంటనే వేతనం చెల్లించాలని కోరారు. 2008 డిఎస్సీ, 98 మంది డిఎస్సీ ఉపాధ్యాయులకు 12 నెలల వేతనం చెల్లించాలని, ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సిపిఎఫ్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. నూతనంగా ఎన్నుకున్న ఉపాధ్యాయులకు శుభాభినందనలు తెలుపుతూ ఎస్‌టిఎఫ్ ఎల్లవేళలా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎస్‌టిఎఫ్ నాయకులు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు తుపాకుల మురళి, ప్రధాన కార్యదర్శి సుబ్బరాజు, నాయకులు శ్రీనివాసులు, షరీఫ్, రాజారావు, ఈశ్వ రయ్య, అయ్యవారు రెడ్డి పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పదోన్నతులు మ్యానువల్‌గా నిర్వహించాలి

యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ డిమాండ్

ప్రస్తుతం ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న పదోన్నతులు ఆన్లైన్ కాకుండా మ్యానవల్గా చేపట్టాలని యుటిఎఫ్ కడప జిల్లా అధ్యక్షుడు మాదన విజయకుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం సాయంత్రం బద్వేల్ లోని స్థానిక మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా మాదన విజయకుమార్ మాట్లా డుతూ ఉపాధ్యాయుల బదిలీల షెడ్యూల్ ప్రకటించడానికి ముందు విద్యాశాఖ మంత్రి, అధికారులు ఉపాధ్యాయ సంఘాలతో జరిపిన చర్చలలో బదిలీలు అనంతరం ప్రమోషన్లు మ్యానవల్గా నిర్వహిస్తామని హామీ ఇచ్చారని, అయితే ప్రస్తుతం జరుగుతున్న పదోన్నతుల ప్రక్రియ దానికి భిన్నంగా నిర్వహించడం సరికాదని విమర్శించారు. ఖాళీలను చూపకుండా ముందుగానే అన్ విల్లింగ్ తీసుకోవడం, గత పదోన్నతులు ఇచ్చే ప్రక్రియకు భిన్నమైనదని తెలిపారు. విద్యాశాఖమంత్రి ఇచ్చిన హామీ సైతం నెరవేర్చకుండా అధికారులు ఎవో నిబంధనల పేరుతో మ్యానవల్ కౌన్సిలింగ్ నిర్వహించకుండా చేయటం వల్ల ఉపాధ్యాయులు ఇబ్బందికి గురి అవుతున్నారని తెలిపారు. ఎంఇఓ-2 ప్రమో షన్ కౌన్సిలింగ్ సైతం షెడ్యూల్ ప్రకటించకుండా తాత్సారం చేస్తున్నారని దీనివల్ల ప్రమోషన్ కౌన్సిలింగ్ ఇబ్బందులు ఏర్పడతాయని తెలిపారు. ప్రమోషన్ కౌన్సిలింగ్లో 70% పైగా ఉపాధ్యాయులు అన్ విల్లింగ్ ఇస్తున్న విషయాన్ని అధికారులు గమనించి అన్ని రకాల ప్రమోషన్లు మ్యానవల్ గా నిర్వహించాలని డిమాండ్ చేసారు. ఉపాధ్యాయుల పదోన్నతులు మ్యానవల్ గా నిర్వహించకపోతే ఇతర ఉపాధ్యాయ సంఘాలతో కలిపి పోరాటానికి పిలుపునిస్తామని ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్.శశిధర్ కుమార్, బద్వేల్ మండల అధ్యక్షులు టి.శివప్రసాద్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పబ్బతి చక్రపాణి పాల్గొన్నారు.

ప్రజాసేవతోనే ఆనందం

పులివెందుల రూరల్, మే 26, ప్రభాతవార్త

ప్రజాసేవ చేయడం వల్ల ఎంతో ఆనందం లభిస్తుందని నాల్గో వార్డు కౌన్సిలరు పార్నపల్లె కిషోర్ అన్నారు. పులివెందులలోని గాంధీ సర్కిల్‌లో పార్నపల్లె కిషోర్ ఏర్పాటు చేసిన చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ 50వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ వైఎస్ కుటుంబీకులను ఆదర్శంగా తీసుకుని తనవంతు సాయంగా బాసారుల దాహార్తి తీర్చేందుకు మజ్జిగ కేంద్రం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అల్లుడిపై మామ, బావమరిది దాడి- ఒకరికి తీవ్రగాయాలు

కేవి.పల్లె, మే 26 ప్రభాతవార్తః

మండలంలోని గ్యారంపల్లె పంచాయతీ కొత్తపల్లెకి చెందిన బాలకష్ణ కుమారుడు శివకుమార్(29) ఐరాలమండలం కె.రెడ్డివారిపల్లెకు చెందిన కష్ణయ్య ఆయన భార్య చంద్రకళ, బావమరిది హరీష్‌కుమార్‌లు పాతకక్షలతో హత్య చేయా లన్న ఉద్దేశ్యంతో అల్లుడైనటువంటి శివకుమార్‌పై కుటుంబ సభ్యులు పై వారి ఇంటిలోదూరి ఒక్కసారిగా విచక్షణ రహితంగా దాడిచేసి గాయపరిచారని కేవి.పల్లె పోలీసు స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు. వారి ఊరి నుంచి ప్లాన్ ప్రకారం వచ్చి దౌర్జన్యం చేసిన వారిపై ఎస్సై లోకేష్ సూచనలు మేరకు హెడ్ కానిస్టేబుల్ కోదండరామయ్య కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు

ఉర్దూ అకాడమి డైరెక్టర్ కలీమ్‌కు సన్మానం

పీలేరు, మే 26 ప్రభాతవార్తః

రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్‌ను పీలేరులో మైనారిటీ నాయకులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాథరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతనంగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్‌గాఈ నియమితులైన కలీమ్‌ను శాలువతో సత్కరించి అభినందించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీనాథరెడ్డి మాట్లాడుతూ కలీమ్ తండ్రి దివంగత జలీల్ సాహెబ్ సేవలను కొనియాడారు. జిల్లా రాజకీయాల్లో మైనారిటీ నేత జలీల్ సాహెబ్ క్రియాశీలక పాత్ర పోషించారని ఆయన వారసుడిగా కలీమ్ రాష్ట్రస్థాయి కార్పోరేషన్ డైరెక్టర్ పదవిని అధిష్టించడం నియోజకవర్గంలోని మైనారిటీలకు గర్వకారణమన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ కలీమ్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మైనారిటీల సామాజిక విద్యాభివద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతతో కషిచేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఉర్దూను ద్వితీయ అధికార భాషగా అమలు చేస్తున్నట్లు ఉర్దూ సాహిత్యం బాషాభివద్ధికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో సహకరిస్తున్నట్లు వివరించారు. పీలేరు నియోజకవర్గంలోనూ రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్ర మైనారిటీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్‌ఖాన్, ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి మైనారిటీల అభివద్ధికి సంక్షేమానికి విశేష సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈసందర్భంగా పలువురు ముతవల్లీలు, మసీదుల గురువులు, మైనారిటీ నాయకులు రాష్ట్ర ఉర్దూ అకాడమి డ ఐరెక్టర్ అబ్దుల్ కలీమ్‌ను శాలువలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో పీలేరు సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఏఎస్.హుమయూన్ బాషా, ముతవల్లీలు, గడిబాషా, మోదీన్, అల్లావుద్దీన్, ముస్తఫా, గహసారధులు మండల అధ్యక్షులు అనంద్ షాకీర్, మునీర్, కరీముల్లా, షౌకత్‌అలీ, నరసింహారెడ్డి, జిలాని సాహెబ్, ఆబిద్, అల్లాబక్షు, కాలేషా, ఖాదర్‌వలి తదితరులు పాల్గొన్నారు.

నూతన పార్లమెంటు భవనానికి అంబేద్కర్ పేరు నామకరణం చేయాలి

మాలమహానాడు నాయకులు డిమాండ్

పీలేరు, మే 26 ప్రభాతవార్తః

స్థానిక మాలమహానాడు ప్రచార కార్యదర్శి ఆనంద్ ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణీకుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న తీరు దేశ ప్రజల మనోభావాలను దెబ్బ తీసే విధంగా ప్రపంచ దేశాలలో మన రాజ్యాంగాన్ని గౌరవి స్తుంటే మన దేశ పాలకులు రాజ్యాంగాన్ని గౌరవించకపోవడం దీనికి నిదర్శనం. ఈనెల 28న ప్రారంభం కానున్న నూతన పార్లమెంటు భవనానికి బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును నామకరణం చేయాలని అనేక దశాబ్దాల ఉద్యమం దేశ వ్యాప్తంగా చేసినప్పటికి దేశ ప్రజల మనోభావాలన దెబ్బతీసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. లేని పక్షంలో జాతీయ స్థాయిలో అన్ని దళిత, గిరిజన ఆదివాసి సంఘాలను ఏకం చేసి ఉద్యం చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాలమహానాడు రాయలసీమ జిల్లాల కార్యదర్శి సుభాష్, జెట్టి మల్లికార్జున, లోకనాధం, కార్యవర్గ సభ్యులు రవి పాల్గొన్నారు.

సబ్సిడీ వేరుసెనగ కాయలు పంపిణీ

కేవి.పల్లె, మే 26 ప్రభాతవార్తః

ఆర్‌బికే కార్యాలయంలో శుక్రవారం రైతులకు సబ్సిడీ వేరుసెనగ విత్తనాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వ్యవసాయాధికారిణి శ్రావణి మాట్లాడుతూ ప్రభుత్వం 40 శాతం సబ్సిడీతో 30కేజీలు రూ.1773ల ధర కల్పించిందన్నారు. విత్తనాలు కావలసిన రైతులు సంబంధిత ఆర్‌బీకేలకు వెళ్లి ఆధార్ కార్డు, భూమి పాసుపుస్తకాలు, సెల్‌ఫోను నెంబరుతో వెళ్లి తమ పేరును ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలోఎంపీపీ ఈశ్వ రమ్మ, జడ్పీటీసీ గజ్జల శ్రుతి మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, పలువురు రైతులు పాల్గొన్నారు.

మొక్కుబడిగా మండల సర్వసభ్య సమావేశం

కేవిపల్లె, మే 26 ప్రభాతవార్తః

మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ఈశ్వరమ్మ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా జరిగింది. మండలంలోని 12 మంది ఎంపీటీసీలుకు 8 మంది హాజరైనారు. సర్పంచిలు 6 మంది మాత్రమే సమావేశానికి హాజరైనారు. మండల స్థాయి ధికారులు కూడా అంతంత మాత్రమే తహశీల్దారుకు బదులు డీటీ హాజరైయ్యారు. కొన్ని శాఖల అధికారులు సమావేశానికి హాజరు కాలేదు. వచ్చిన అధికారులు మొక్కుబడిగా స్టేజీ వద్దకు వచ్చి తమ నివేదికలు చదివి వినిపించారు. ఈసందర్భంగా ఇన్‌చార్జి ఎంపీడీఓ లతీఫ్‌ఖాన్ మాట్లాడుతూ మండలంలో వేసవికాలం దష్ట్యా ఆర్‌డబ్ల్యూయస్ అధికారులు పంచాయతీ కార్యదర్శులు చొరవతీసుకుని గ్రామాలలో మంచినీటి సమస్య లేకుండా చూడాలన్నారు. గ్రామాలలో వీధి దీపాలు అమర్చి పారిశుద్ధ్యం లోపించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలో ఎమ్మెల్యే నిర్వహించిన గడప గడప కార్యక్రమాలకు మండల స్థాయి ధికారులు అందరూ హాజరై ప్రజల సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి తోడ్పడాలని అన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ గజ్జల శ్రుతి, రాష్ట్ర హౌసింగ్ బోర్డు డైరెక్టర్ కారపాకుల భాస్కర్‌నాయుడు, మార్కెట్ యార్డు కమిటీ ఛైర్మన్ యల్లప్ప, మండల పార్టీ అధ్యక్షులు వెంకటరమణారెడ్డి, హరినాద్ కోఆప్షన్‌సభ్యులు సైఫుల్లా ఖాన్, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

బజాజ్ మాక్సిమ ఆటో ప్రారంభం

పీలేరు, మే 26 ప్రభాతవార్తః

తిరుపతి రోడ్డు నందు గల ఆర్ ఆర్ రెసిడెన్సీలో బజాజ్ మాక్సిమా ఆటోను బిస్మిల్లా ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బోదేషా వలి చేతులు మీదుగా నూత నంగా ఆటోను ప్రారంభిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బజాజ్ ఆటో అన్ని విధాలుగా డ్రైవరులకు శ్రేయస్కరం అని మెయింటెన్సు కూడా బాగుందని చెప్పారు. కార్య క్రమంలో జీఎం మహేష్, సురేష్, ప్రసాద్, సుబ్బా రావు, రాజేంద్రబాబు, శీను, హరి, భాస్కర్, లవకుమార్, సయ్యద్, ఖాదర్ బాషా, మస్తాన్, స్థానిక ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

పూర్తి కాని సచివాలయ మరుగుదొడ్లు

దువ్వూరు, మే 26, ప్రభాతవార్త:

మండల పరిధిలోని గ్రామ సచివాలయాల వద్ద ప్రభుత్వం గ్రామ సచివాలయాలకు వచ్చే ప్రజల కోసం మరుగుదొడ్లు నిర్మిం చాలని ప్రభుత్వం ఆదేశించింది. ఆ ఆదేశాల మేరకు గ్రామ సచివాలయాల వద్ద మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టారు. అందులో భాగంగా దువ్వూరులోని రెండు గ్రామ సచివాలయాల వద్ద మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి కాలేదు. కేవలం పునాదులకే పరిమితం అయ్యాయి. ప్రజలు గ్రామ సచివా లయానికి వస్తే అప్పుడు వారి అవసరాలకు మరుగుదొడ్లు వినియోగించే సౌకర్యం ఉండాలని వీటిని ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగా చింతకుంట, గుడిపాడు, కానగూడూరు, జిల్లెళ్ల, ఎడమడక గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మానం పూర్తయి వాటిని వినియోగించుకుంటున్నారు. దువ్వూరులోని 2 గ్రామ సచివా లయాల వద్ద కేవలం పునాదులు వేశారే తప్ప పూర్తి చేయలేదు. సచివాల యాలకు వచ్చే ప్రజలు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే వాటిని పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

రోగులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం

పెద్దతిప్ప సముద్రం మే 26, ప్రభాతవార్త

రోగులకు మరుగైన వైద్య సేవలను అందించడమే ప్రధాన లక్ష్యమని అన్నమయ్య జిల్లా ఎన్. సి .డి.. నోడల్ అధికారి డాక్టర్ గిరిబాబు అన్నారు. శుక్రవారం రోజున స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా నోడల్ అధికారి డాక్టర్ గిరిబాబు ఆసుపత్రి దస్త్రాలను పరిశీలించిన అనంతరం వైద్య సిబ్బంది%శీ%తో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్. సి.డి.సిడి సర్వే ఆరోగ్య శ్రీ లోని ఏ.ఎన్.ఎం వెక్టార్. కంట్రోల్ హైజింన్ ఆఫ్.ఆర్.సి.హెచ్ పోర్టల్ నిర్వహణ అనీమియా ముక్తి భరత్ గ్రామ పారిశుద్ధ పోషణ. జన ఆరోగ్య సమితి ఖాతాల నిర్వహణ తదితర అంశాల మీద చర్చించారు. 100 శాతం లక్ష సాధన కోసం అనుగుణంగా పనిచేసే విధంగా కృషి చేయాలని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సిబ్బందిని కోరారు ప్రస్తుతం ఎండాకాలంలో వడదెబ్బ. అతిసారా కేసులు ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నాయని వాటికి అవసరమైన సెలైన్ బాటిల్స్ ముందు జాగ్రత్త చర్యగా నిల్వలు ఉంచాలని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో స్థానిక వైద్య అధికారులు పురుషోత్తమ నాయక్. డాక్టర్ ఎస్తని. సి.హెచ్.ఓ లు సరోజ .రెడ్డప్ప. హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ సరస్వతి .ఆరోగ్య పరవేక్షకులు స్టాఫ్ నర్సులు. ఫార్మాసిస్ట్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అధికారులు న్యాయం చేయాలి

చంద్ర ఓబుల్‌రెడ్డి, రాజారెడ్డి

వైవీయూ మే 26, ప్రభాతవార్త

చెన్నూరు మండలం, చిన్న మాసపల్లె గ్రామ పొలంలోని సర్వే నంబర్ 407/2లో ఉన్న 5.09 ఎకరాల భూమి విషయమై జెసి, ఆర్డీవో తమకు న్యాయం చేయాలని స్థల యజమానులు చంద్ర ఓబుల్ రెడ్డి, రాజారెడ్డి కోరారు. శుక్రవారం చెన్నూరు బస్టాండ్ లోని వారి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ చంద్రబాబు రెడ్డి కొనుగోలు చేశాడని అయితే ఈ భూమిని స్పెషల్ బ్రాంచ్ ఒక హెడ్ కానిస్టేబుల్ తన భార్య అనగాని రేవతి పేరు మీద కొనుగోలు చేసినట్లు దొంగ డాక్యు మెంట్లు సృష్టించి భూమిని ఆక్రమించు కున్నందుకు ప్రయత్నం చేశారని తెలిపారు ఈ విషయంపై గతంలో జిల్లా ఎస్పీ కూడా ఫిర్యాదు చేశామని తెలిపారు. ఎమ్మార్వో ఆఫీస్‌లో కీలకమైన ఓ వ్యక్తి ఆర్ రాజేష్ డాక్యు మెంట్లను తప్పుడు డాక్యుమెంట్లుగా సృష్టించి అధికారులను తప్పుదోవ పట్టించారని తెలిపారు ఈ భూమిని మీకు ఎవరు అమ్మినారు అని అడిగితే జమ్మలమడుగు లోని పండేటి జీవన్ కుమార్ అతని అన్న పండేటి పుష్పరాజుల నుండి కొను గోలు చేసినట్లు తెలిపారు అన్నారు దొంగ డాక్యుమెంట్లు సృష్టించి ఎక్స్ మిల్ట్రీ మ్యాన్ దొంగ ఐడిని సృష్టించి ఇచ్చినట్లు కొంతమంది దొంగ డాక్యుమెంట్ సృష్టించారని తెలిపారు 2.09 ఎకరాల స్థలం తమదంటూ క్రింది స్థాయి ఉద్యోగులను అధికారులను తప్పుదోవ పట్టించాలని చెప్పారు. 2022, నవంబర్ 11న కైరునిస బేగం నుంచి తాము కొనుగోలు చేశా మని తెలిపారు. జెసి ఆర్డిఓ లు దీనిపై కమిటీ వేసి విచారణ చేపట్టి తమకు న్యాయం చేయా లని విజ్ఞప్తి చేశారు.

కలెక్టర్ గారూ.. జడ్‌హెచ్‌డీసీ భూములపై ప్రక్షాళన చేపట్టండి

– అర్హులైన రైతులకు భూములు పంపిణీ చేయండి : రైతుల మొర

ఓబులవారిపల్లె, మే 26, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లి మండలం చిన్న ఓరంపాడు జెడ్ హెచ్‌డీసీ భూములపై ప్రక్షాళన చేపట్టాలని కలెక్టర్ ను మండలంలోని నిరుపేద లైన అర్హత కలిగిన పట్టాలు పొందిన రైతులు కోరుతు న్నారు. శుక్రవారం అర్హులైన రైతులు సీపీఎం సీపీఐ నాయకుల ఆధ్వర్యంలో ప్రభాతవార్తతో వారు మాట్లాడుతూ అన్ని విధాలా డీ ఫారాలు పొంది అర్హత కలిగిన మా భూములు మాకు ఎక్కడున్నాయో తెలియక రికార్డులు తారు మారు చేయడంతో భూములు ఆక్రమణలు ఉండడంతో ఏమి చేయాలో తెలియక రెవెన్యూ అధికారులను సంప్రదించడం జరిగిందని రైతులు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా మాకు పట్టాలిచ్చినా భూములు అందేలా చేసి పుణ్యం కట్టుకోవాలం టున్నారు. అదే హెచ్‌డీసీ కాలనీలో కొందరు బినామీ పేర్లతో పదుల సంఖ్యలో భూములు ఆక్రమించి బోగస్ ఆన్‌లైన్ చేయించుకొని యథేచ్ఛగా భూములు కబ్జా చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. 1972లో ప్రతి పేద వాడికి భూమి ఉండి దాని ద్వారా ఉపాధి అవకాశాలు పొందాలని మంచి దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ సదవకాశాన్ని కల్పించి మొత్తం 80 ఎకరాల పైబడి ఉన్న భూములు జిల్లా కలెక్టర్ పేరుతో ఈ భూములు రిజిస్టర్ చేయించుకొని అర్హులైన ప్రతి పేదవాడికి మూడు నుంచి నాలుగు ఎకరాల చొప్పున భూ పంపిణీ చేయడం జరిగిందని సమాచారం. అయితే ఖాళీగా ఉండే భూములను అర్హులైన వారికి అందకుండా కొందరు భూ బకాసురులు రెవెన్యూ అధికారులతో గతంలో లోపాయి కారి ఒప్పందాలు కుదుర్చుకొని వారికి ఎర వేసి భూములకు రికార్డులు తయారు చేయించుకొని క్రయ విక్రయాలు జరుపుతూ కొంత మంది అగ్రవర్ణాల వారికి విక్రయించి సొమ్ము చేసుకున్న ఉదంతాలు కూడా ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. అయితే ఉన్న వారికి భూమి అన్నట్లు దోచుకున్న వారికి దోచు కున్నంత అధికారులు అండగా ఆక్రమణలు దండిగా అన్న సామెతకు నిలువెత్తు నిదర్శనంగా అద్దం పట్టేలా ఈ

పార్లమెంటు భవనాన్ని రాష్ట్రపతే ప్రారంభించాలి

విసికే పార్టీ రాష్ట్ర నేత పిటిఎం శివప్రసాద్

మదనపల్లె, మే 26 ప్రభాతవార్త:

నూతన పార్లమెంటు భవనాన్ని రాష్ట్ర పతిచే ప్రారంభించి ఆ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని విసికే పార్టీ రాష్ట్ర నేత పిటిఎం శివప్రసాద్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గిరిజన మహిళా రాష్ట్రపతిని అవమానిస్తూ ప్రధాని మోడీ నూతన పార్లమెంటు భవనాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో 20విపక్ష పార్టీలు కలసి ప్రారంభోత్సవాన్ని బహిస్కరిస్తున్నట్లు తెలిపారు. నూతన పార్లమెంటు భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలంటూ డిమాండ్ చేశారు. దేశ ప్రజలందరూ వ్యతిరేకిస్తూ నరేంద్రమోడీ ఏమాత్రం పట్టించుకో లేదన్నారు. నూతన పార్లమెంటు భవనం ప్రారంభించే తేదీని మార్పుచేసి రాష్ట్ర పతి చేతులమీదుగా ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో వీసికే పార్టీ నాయకులు ముత్యాలమోహన్, జీవి.రమణ, రెడ్డప్ప, పెద్దపాళెంరవిశంకర్, రాయల్ సూర్య, బురుజు జనార్థన్, గెరివి మల్లేష్ పాల్గొన్నారు.

మదనపల్లెలో హోమ్ ఎక్స్పో ప్రారంభం

మదనపల్లె, మే 26 ప్రభాతవార్త:

పట్టణంలో తొలిసారిగా ప్రాపర్టి బిడింగ్ మెటిరియల్ ప్రదర్శనకు సంబంధించి మదనపల్లె అసోసియేషన్ ఆప్ లైసెన్స్‌డ్ ఇంజనీర్స్ (మేల్) ఆధ్వర్యంలో హోమ్ ఎక్స్పో 2023ను ప్రారంభించారు. అసోసియేషన్ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని తారకరామ థియోటర్ సమీపంలోని ప్యారడైజ్ పంక్షన్‌హాలులో మూడు రోజులు పాటు అన్ని రకాల నిర్మాణ సామాగ్రి, హౌసింగ్‌లోన్స్, ప్లాట్స్, ఇంటీరియర్‌కు సంబంధించి ప్రదర్శన ఉంటుందన్నారు. అన్ని విభాగాలకు సంబంధించి స్టాల్స్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ప్రభాకర్ నాయుడు, ఉపాధ్యక్షులు మహేంద్రబాబు, ట్రెజరర్ బాబ్జి, సీనియర్ ఇంజనీర్లు రవీంద్రబాబు, ఎస్.జాకీర్ హుస్సేన్‌లు పాల్గొన్నారు.

కండేషన్ లేని ప్రైవేటు బస్సులపై చర్యలు తీసుకోవాలి

ఏఐటియుసి నాయకులు డిమాండ్

మదనపల్లె, మే 26 ప్రభాతవార్త:

ఖండీషన్ లేని ప్రైవేటు బస్సు యజమానులపై చర్యలు తీసుకోవాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. రెండు రోజుల క్రితం తిరుపతి-బెంగుళూరు బస్సు రూరల్ మండలంలోని బార్లపల్లె వద్ద ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే అన్నారు. సంబంధిత ఆర్టీఏ అధికారులు ప్రైవేటు బస్సుల తనిఖీలను పూర్తిగా విస్మరించారన్నారు. అతివేగం, సీటింగ్ కెపాటిసికి మించి ప్రయాణీకులను ఎక్కిస్తున్న రవాణా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ప్రైవేటు బస్సులతో పాటు పాఠశల, కళాశాల బస్సులను తక్షణం పరిశీలించి ఖండీషన్‌లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు కూడా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనుమతులు లేని వాహనాలను సీజ్‌చేయాలన్నారు.

టిడిపి మహానాడును విజయవంతం చేయండి

రాజంపేట ఎంపి అభ్యర్థి గంటా నరహరి

మదనపల్లె, మే 26 ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ పండగలా నిర్వహించే మహానాడును విజయవంతం చేయాలని రాజంపేట ఎంపి అభ్యర్థి గంటా నరహరి తెలిపారు. మహానాడును విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం తిరుమలలోని వేంకటేశ్వరస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలునిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఒకేసారి రెండు పండగలు రావడం ఆనందంగా ఉందన్నారు. మహనాడు, స్వర్గీయ నందమూర్తి తారకరామారావు శతజయంతి ఉత్సవాలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రజలందరూ ఈ కార్య క్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. 2024ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీని గెలిపించి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడును ఎన్నుకోవాలన్నారు.

40శాతం రాయితీతో 140 క్వింటాళ్ల వేరుశనగ కాయలు మంజూరు

– మండల వ్యవసాయాధికారి వెంకట కృష్ణారెడ్డి

జమ్మలమడుగు, మే 26, ప్రభాతవార్త:

ముద్దనూరు మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో మండల వ్యవ సాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి క్షేత్రస్థాయి సిబ్బందితో వేరుశనగ విత్త నాల పంపిణీ గురించి సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఏఏ గ్రామాల్లో రైతులు వేరు శనగ పంట సాగు చేస్తున్నారు, ఎంత మంది రైతులు వేరుశనగ కాయలు కావాలని సంప్రదించారనే విషయమై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మండలానికి 140 క్వింటాళ్లు వేరుశనగ కాయలు మంజూరయ్యాయని అవసరమైన రైతులు 40శాతం రాయితీతో ఇస్తున్న విత్తన కాయలను సద్వినియోగం చేసుకో వాలని ఆయన పేర్కొన్నారు. గకదిరి ఆరురకం కాయలు ఒక క్వింటా రూ.9300 కాగా రూ.3720 రాయితీ పోను ఒక క్వింటాళుకు రూ.5580 చెల్లించాలన్నారు. కదిరి లేపాక్షి 18 12 అనే రకం ఒక క్వింటా రూ.8300 కాగా సబ్సిడీ పోను రూ.4980 చెల్లించి పొందవచ్చన్నారు. వేరుశనగ కాయలు కావాల్సిన రైతులు తమ పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, మొబైల్ నెంబరు తీసుకొని రైతు భరోసా కేంద్రంలో సిబ్బందిని సంప్రదించి తమ వివరాలను నమోదు చేయించుకొని 40శాతం రాయితీ లబ్ధి పొందాలని అన్నారు. కార్యక్రమంలో క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

కళ్యాణమస్తు పెళ్లి కానుక అందజేత

ప్రొద్దుటూరు అర్బన్, మే 26, ప్రభాతార్త

బొల్లవరం ఒకటవ వార్డ్ పరిధిలో నివాసం ఉంటున్న మేకల శ్వేత మరియు గంటా మధు దంపతులకు వైస్సార్ కల్యాణమస్తు పథకంలో భాగంగా లక్ష రూపాయలను ఆంధ్రప్రదేశ్ ప్రభత్వం మంజూరు చేసింది. వైస్సార్సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గోన ప్రభాకర్ రెడ్డి చేతులమీదుగా దంపతులకు అందించారు. కార్యక్రమంలో వెల్ఫేర్ సెక్రటరీ రాజా కుల్లాయి రెడ్డి ,ప్లానింగ్ సెక్రటరీ అనిల్ కుమార్ రెడ్డి ,రెవిన్యూ సెక్రటరీ రాజ శేఖర్ రెడ్డి మరియు గృహసారది మేకల ఓబులేసు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ శతజయంతికి తరలిన తెలుగు తమ్ముళ్లు

తంబళ్లపల్లె, మే 26, ప్రభాతవార్త:

ఈనెల 28న రాజమహేంద్రవరంలో జరగనున్న దివంగత మాజీ ముఖ్యమంత్రి నటరత్న నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవా లకు తంబళ్లపల్లె నియోజకవర్గం నుంచి మండల స్థాయి నాయకులు తరలి వెళ్లారు. పెద్దముడియం మండలం టీడీపీ అధ్యక్షుడు వెంకటరమణ, తంబళ్లపల్లె అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, కురబలకోట అధ్యక్షుడు వై.జి.రమణ, పీటీఎం అధ్యక్షుడు ఆనందరెడ్డి, రాజంపేట పార్లమెంటు తెలుగు యువత అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ సాగర్, మోహన్, రాజశేఖర్‌తో పాటు పలువురు నాయకులు రాజమండ్రికి తరలివెళ్లారు.

అనధికార ఫ్లెక్సీలను తొలగించాలి

కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పిఎండి నజీర్ అహ్మద్ విజ్ఞప్తి

ప్రొద్దుటూరు మే 26, ప్రభాతార్త

ప్రొద్దుటూరు పుర పాలక సంఘం పరిధిలోని ప్రధాన కూడళ్లలో ఉన్న అనధికార ఫ్లెక్సీలను తక్షణమే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఈఎండి నజీర్ అహ్మద్ విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా శుక్రవారం మున్సిపల్ కమిషనర్ పివి రమణయ్యకు వినతి పత్రం అందజేశారు. పట్టణంలో మున్సిపల్ అధికారుల అనుమతులు లేకుం డా బోర్డులు ఏర్పాటు చేస్తున్నారని ఏ రాజకీయ పార్టీకి సంబంధించిన ఫ్లెక్సీలైన రెండు మూడు రోజులైనా అనంతరం తొలగించాల్సిన అవసరం ఉందన్నారు కానీ నెలరోజుల తర్వాత కూడా పట్టణంలో ఫ్లెక్సీ బోర్డులు తొలగించకుండా ఉంచడం వల్ల వ్యాపారస్తులకు రవాణాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. కావున ఈ విషయాన్ని గమనించి మున్సిపల్ కమిషనర్ తక్షణమే అనధి కార ఫ్లెక్సీ బోర్డులు తొలగించాలని విజ్ఞప్తి చేశారు. పట్టణంలో పర్యావరణాన్ని పరిరక్షించే క్రమంలో ప్లాస్టిక్ నివారణ చర్యలు చేపట్టాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బి సైమన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామాంజనేయులు పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు భాస్కర్ వీడియో చైర్పర్సన్ శామీర్ ఖాన్ పాల్గొన్నారు.

తల్లి జన్మనిస్తే రక్తదాత పునర్జన్మనిస్తాడు

జమ్మలమడుగు మే 26, ప్రభాతవార్త

తల్లి జన్మనిస్తే రక్తదాత పునర్జన్మ ఇస్తాడని మేఐహెల్ప్యు ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు తెలిపారు. జమ్మలమడుగు క్యాంబెల్ హస్పిటల్‌లో చికిత్స పొందుతున్న టంగుటూరు పార్వతి అనే మహిళకు ఏబి పాజిటివ్ రక్తం అవసరం కాగ వారు మేఐహెల్ప్యు ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మన్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి మేఐహెల్ప్యు ఫౌండేషన్ సభ్యుడు ఏఆర్ కానిస్టేబుల్ భాస్కర్ రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మేఐహెల్ప్యు ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు,భార్గవ్ సాయి మరియు ఫౌండేషన్ సభ్యులకు పాల్గొన్నారు.

యువకునిపై దాడి

మదనపల్లెక్రైం, మే 26 ప్రభాతవార్త :

ఇంటిస్థలం విషయమై జరిగిన ఘర్షణలో యువకుడిని చితకబాదిన సంఘటన గురువారం రాత్రి పెద్దమండ్యం మండలంలో చోటుచేసుకుంది. బాధి తుని కథనం మేరకు వివరాలిలా వున్నాయి. పెద్దమండ్యం మండలం వెలిగల్లు పంచాయితీ తురకపల్లికి చెందిన షేక్.భాషా కుమారుడు మహమ్మద్‌హుస్మాన్ (30) కూలీపనులు చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి ప్రభుత్వం 2008వ సంవత్సరంలో ఇంటి పట్టా మంజూరు చేయటం జరిగింది. అయితే ఆ స్థలంలో వీరి బంధువులు అహ్మద్, మహబూబ్‌బాషా, షాభీరా, మరికొందరూ కంచెవేస్తుండగా మహమ్మద్‌హుస్మాన్ అడ్డుకోవటం జరిగింది. దీంతో అహ్మద్, మహబూబ్ బాషా, షాభీరాలు, మహమ్మద్‌హుస్మాన్‌ను చితకబాదారు. తీవ్రంగా గాయపడిన మహమ్మద్‌హుస్మాన్‌ను కుటుంబసభ్యులు మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. పెద్దమండ్యం పోలీసులు కేసు నమోదు చేశారు.

ఎరువులు అధిక ధరలకు అమ్మితే చర్యలు

వ్యవసాయ సంచాలకులు శివశంకర్

మదనపల్లె, మే 26 ప్రభాతవార్త :

ఎరువులను డీలర్లు అధికధరలు అమ్మితే చర్యలు తప్పవని వ్యవసాయ సంచాలకులు శివశంకర్ తెలిపారు. శుక్రవారం ఎరువులు, పురుగుల మందుల, విత్తన డీలర్లతో ఏఓ నాగప్రసాద్ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ సహాయ సంచాలకులు శివశంకర్ మాట్లాడుతూ ప్రతి డీలర్ చట్టానికి లోబడి వ్యాపారం చేయాలని, నాణ్యత లోపించినా, అనుమతులు లేని ఉత్పత్తులు అమ్మినట్లైయితే చట్టపరమైన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. డీలర్లు అందరూ తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వ్యవసాయ డీలర్లు పాల్గొన్నారు.

29న స్విమ్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

రామసముద్రం, మే 26 ప్రభాతవార్త :

మండలంలోని మూగవాడి గ్రామం స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 29న స్విమ్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్లు తెలిపారు. ఈ ఉచిత వైద్యశిబిరంలో మహిళల్లో సంక్రమించే గర్భకోశ, క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ, మహిళలో సంక్రమించే రొమ్ముక్యాన్సర్ తదితర వ్యాధుకు ఉచితంగా వైద్యశిబిరం నిర్వహిస్తామన్నారు. ఈ క్యాంపులో ప్రత్యేకంగా మహిళల కోసం మహిళా డాక్టర్లు వైద్యం నిర్వహిస్తారని తెలిపారు. ఈ క్యాంపు సోమవారం ఉదయం 10గంటలకు స్కూల్ ఆవరణంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని ప్రజలు, మూగవాడి గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని సింగిల్‌విండో ఛైర్మెన్ కేశవరెడ్డి, ఎంపిటిసి శైలాజారెడ్డి, గ్రామసర్పంచ్ రత్నమ్మలు తెలిపారు.

కరాటే విద్యార్థుల ప్రతిభ అమోఘం

జిల్లా చీఫ్‌కోచ్ షేక్ షఫి

మదనపల్లె, మే 26 ప్రభాతవార్త:

యూత్ కరాటే క్లబ్ విద్యార్థుల ప్రతిభ అమోఘమని స్పోర్ట్స్ అథారిటి ఆప్ రాష్ట్ర అన్నమయ్య జిల్లా చీఫ్ కోచ్ షేక్‌షఫి తెలిపారు. శుక్రవారం యూత్ కరాటేక్లబ్ స్పోర్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ ఏఆర్.సురేష్ జిల్లా చీఫ్ కోచ్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాబోదన, క్రమశిక్షణపై ఆయన కొనియాడారు. సీనియర్ గ్రాండు మాస్టర్‌గా సేవలను రాయచోటిలోని విద్యార్థులకు అందించాలని కోరారు. వేసవిలో శిక్షణ శిబిరంలో విద్యార్థులకు అన్ని విధాల కరాటే శిక్షణపై నైపుణ్యత ఉండేలా శిక్షణ ఇవ్వాలని సూచించారు.

ఈఎస్ఐ పథకాన్ని బలోపేతం చేయాలి

సిఐటియు నాయకులు ధర్నా

మదనపల్లె, మే 26 ప్రభాతవార్త:

కార్మికులకు ఆసుపత్రి మందులు, పెన్షన్లు, సిక్ వేతనాలు, నిరుద్యోగ యువతి సౌకర్యాలు కల్పించే ఈఎస్ఐ పథకాన్ని బలో పేతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డిలు డిమాండ్ చేశారు. శుక్రవారం సొసైటి కాలనీలో ఉన్న ఈఎస్ఐ డిస్పెన్సరీ ముందు ఈఎస్ఐ పథకం బలోపేతంను కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో 30పడకల ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని నినాదాలు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకాన్ని నీరు కారుస్తున్నాయని విమర్శించారు. ఈఎస్ఐ ఆసుపత్రులు డాక్టర్లు, పరికరాలు, సిబ్బంది లేక వెలవెలబోతున్నాయన్నారు. కార్మికుల డబ్బు రిజర్వుగా ఉన్నప్పటికి ఈ పథకాన్ని నీరు కారుస్తున్నారన్నారు. ప్రతి 20వేల మంది ఈఎస్ఐ చందాదారులుగా అందుబాటులో ఉండే విధంగా ఆసుపత్రిని నిర్మించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు గంగాదేవి, గోపాల్, రెడ్డిప్రసాద్, రమణ, కార్తిక్, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

మండల సమావేశంలో సభ్యుల వాగ్వాదం

– ఆగిన కాంప్లెక్స్ వేలం పాటలు

కలికిరి, మే 26, ప్రభాతవార్త:

కలికిరి మండల సమావేశంలో శుక్రవారం వైసీపీ, టీడీపీ సభ్యుల మధ్య వాగ్వాదం జరగడంతో సమావేశం రసాభసాగా సాగింది. మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మండల అభివృద్ధి పనులకు సంబంధించి సమాచారం సభ్యులకు మండల స్థాయి అధికారులు అందివ్వకపోవడంపై కలికిరి సర్పంచ్ ఆర్.ప్రతాప్‌కుమార్‌రెడ్డి అధికారులను నిలదీశారు. దీంతో అభివృద్ధి పనులకు సంబంధించి సమాచారం సభ్యులకు ఎంపీడీవో గంగయ్య అందజేశారు. సభ్యులకు ఇచ్చిన సమాచార పత్రంలో పనులకు సంబంధించి నివేదికలు సక్రమంగా లేకపోవడంపై సర్పంచ్ ప్రతాప్ కుమార్‌రెడ్డి అధికారులను నిలదీశారు. దీంతో ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్ ప్రతి సారి అజెండా ప్రకారం సమావేశం జరగకుండా అడ్డుకోవడం మంచి పద్ధతి కాదని సర్పంచ్‌పై ఎంపీపీ అసహనం వ్యక్తం చేశారు. జడ్పీటీసీ పద్మజా లోక వర్ధన్ కలికిరి పంచాయతీలో సర్పంచ్ అభివృద్ధి పనులు చేయడం లేదని తనపై ఆరోపించడం జరిగిందని మండలంలో ఎంపీపీ, జడ్పీటీసీ 3 సంవత్సరాలుగా ఏమి నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేశారని సర్పంచ్ వాగ్వాదానికి దిగారు. దీంతో ఎంపీపీ నూర్జహాన్ కలుగజేసుకొని మండలంలో ఎవరు అభివృద్ధి చేశారో ప్రజలకు తెలుసని తనపై వ్యక్తిగత దూషణలకు పాల్పడడం మంచిదికాదని ఎంపీపీ పేర్కొన్నారు. వైసీపీ, టీడీపీ సభ్యుల మధ్య వాగ్వాదం జరిగింది. గుట్ట పాలెం సర్పంచ్ ఆర్.వెంకటరెడ్డి మాట్లాడుతూ మండల కాంప్లెక్స్ వేలం పాటల గురించి తాము అధికార పార్టీలో ఉన్నప్పటికీ వైసీపీ ఎంపీటీసీలకు, వైసీపీ సర్పంచ్‌లకు తెలియకుండా వేలం పాటలు వేయడం ఏమిటని ఎంపీపీని సర్పంచ్ వెంకటరెడ్డి నిలదీశారు. గతంలో వేలం పాడిన పాటదారులే తమకు సమాచారం ఇవ్వకుండా వేలం పాటకు వెళ్లారని కోర్టును ఆశ్రయించడంతో వేలం పాటలు నిలిపేస్తున్నట్లు ఎంపీడీవో పేర్కొన్నారు. సమావేశంలో జడ్పీటీసీ పద్మజా లోకవర్ధన్, తహసీల్దార్ భాగ్యలత, ట్రాన్స్‌కో ముజిబర్‌రెహమాన్, ఇరిగేషన్ ఏఈ డమరుకం, ఫారెస్ట్ అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ బాలసుబ్రమణ్యం, ఎంఈవో రంగ నాథ్‌రెడ్డి, ఏపీవో సుజాత, కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

పొలతలలో అభివృద్ధి పనులకు భూమి పూజ

పెండ్లిమర్రి, మే 26, ప్రభాతవార్త:

తిరుపతి తిరుమల దేవస్థానం నుంచి రూ.3.64 కోట్లు నిధులు విడుదల కావడంతో శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానం పొలతలలో అభివృద్ధి పనులు చేపట్టారు. శుక్రవారం పొలతల అభివృద్ధిలో భాగంగా అన్నదాన సత్రం, అతిథి గృహం, డార్మిటరీ హాలు మరియు టోయ్లెట్ బ్లాక్‌లు తదితర పనులకు భూమి పూజ చేయడం జరిగింది. ముఖ్య అతిథులుగా కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, పొలతల ఛైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, ఆలయ ఈవో మోహన్‌రెడ్డి, నాయకులు నాగమల్లారెడ్డిలు పాల్గొని భూమి పూజ నిర్వహించా రు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, ఆలయ ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా శివపార్వతుల కల్యాణం

కమలాపురం, మే 26, ప్రభాతవార్త:

శ్రీశ్రీశ్రీ క్షేత్ర పాలక కాలభైర వేశ్వర స్వామి 13వ వార్షికోత్సవం సందర్భంగా కమలాపురం మండల పరిధిలోని పందిళ్లపల్లె గ్రామం వద్ద ఉన్న కాలభైర వేశ్వర స్వామి ఆల యంలో శుక్రవారం ఆది దంపతులు అయిన శివపార్వతుల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కల్యాణ వైభవాన్ని తిలకించడానికి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం వచ్చిన భక్తులకు ఆలయ దర్మకర్త కుమారులైన ఓబుల్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, ధర్మకర్త మేనల్లుడు లెక్కల శ్రీనివాస్‌రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

కలికిరి ఎస్సైగా ఎస్.కె.రహీముల్లా

– వార్తకు స్పందన

కలికిరి, మే 26, ప్రభాతవార్త:

కలికిరి మండల సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ఎట్టకేలకు ఎస్.కె.రహీముల్లాను జిల్లా ఎస్పీ గంగాధర్‌రావు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కలికిరి ఎస్సైగా విదులు నిర్వహిస్తున్న లోకేష్‌రెడ్డిని మదనపల్లె టుటౌన్ ఎస్సైగా బదిలీ చేయడంతో గత కొద్ది నెలలుగా ఎస్సై పోస్టు భర్తీకి నోచుకోలేదు. దీంతో వార్తా దిన పత్రికలో పలుమార్లు ఎస్సై పోస్టు భర్తీ చేయాలని వార్తలు ప్రచురితం కావడంతో వీరబల్లి పోలీసు స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఎస్.కె.రహీముల్లాను కలికిరి ఎస్సైగా నియమిస్తూ ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో కలికిరి ఎస్సైగా రహీముల్లా బాధ్యతలు చేపట్టనున్నారు.

వరకట్న వేధింపులపై పోలీసులకు ఫిర్యాదు

కలికిరి, మే 26, ప్రభాతవార్త:

వరకట్న వేధింపులపై వివాహిత లావణ్య శుక్రవారం కలికిరి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ముగ్గురిపై కేసు నమోదు చేయడం జరిగింది. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని మురేవాండ్లపల్లెకి చెందిన వివాహిత లావణ్యను తంబళ్లపల్లె మండలం జింజరపేటకు చెందిన శ్రీకాంత్‌తో గత ఆరు సంవత్సరాల క్రితం వివాహమైంది. వారికి వివాహ ఖర్చుల కింద నగదు, బంగారు ఇవ్వడం జరిగింది. గత సంవత్సర కాలంగా లావణ్య భర్త శ్రీకాంత్ మద్యానికి బానిసై అక్రమ సంబంధాలు పెట్టుకొని అదనపు కట్నం తేవాలని తన భర్త శ్రీకాంత్, అత్త అనసూయమ్మ, మామ ఆదెప్పలు వేధిస్తున్నాని శుక్రవారం హెడ్ కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్‌కు ఫిర్యాదు చేయడం జరిగింది. దీంతో పోలీసులు దర్యాప్తు చేపట్టి లావణ్య ఫిర్యాదు మేరకు హెడ్‌కానిస్టేబుల్ రఫీ వివాహిత భర్త శ్రీకాంత్‌పై అత్తమామలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వజ్ర పురస్కార వాలంటీర్‌గా నాగరత్న

తంబళ్లపల్లె, మే 26, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలోని గుండ్లపల్లి పంచాయతీ వజ్ర వాలంటీర్ పురస్కారానికి నాగరత్న ఎంపికైనట్లు ఎంపీడీవో ఆనంద్ కుమార్ విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రత్నవాలంటీర్ పురస్కారానికి వేలూరి వాండ్లపల్లి శశికళ, ఎద్దులవారిపల్లి పంచాయతీకి సుశీల, గుండ్లపల్లి పంచాయతీ కళావతమ్మ కుక్కరాజుపల్లికి మహ బూబ్‌జాన్, తంబళ్లపల్లెకు అల్లావుద్దీన్ ఎంపికైనట్లు చెప్పారు. సేవా మిత్ర వాలం టీర్లుగా బాల్‌రెడ్డిగారిపల్లె పంచాయతీకి 9 మంది, చేలూరువారిపల్లి, ఎద్దులవారి పల్లి, రేణిమాకులపల్లికి 12 మంది, గోపిదిన్నెకు 21, గుండ్లపల్లె కొట్టాలకు 15, కన్నెమడుగుకు 13, కోనవారిపల్లెకు 18, కోటకొండ, కుక్కరాజుపల్లికి 14, తంబళ్ల పల్లెకు 23 మంది సేవా మిత్రలు మొత్తం 178 మంది ఎంపికైనట్లు తెలిపారు. వజ్ర సేవా మిత్రకు రూ.30వేలు, రత్న సేవా మిత్రకు రూ.20వేలు, సేవా మిత్రలకు రూ.10వేలు చొప్పున పంపిణీ జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన వజ్ర, రత్న పురస్కార వాలంటీర్లను ప్రశంసిస్తూ వారిని ఆదర్శంగా తీసుకొని మిగతా వాలంటీర్లు, ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలన్నారు. వజ్ర పురస్కార గ్రహీత నాగరత్నను సర్పంచ్ మౌలాలి, మాజీ ఎంపీటీసీ పెద్ద శేఖర్‌రెడ్డి, అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రశంసించారు. ఈ సేవా పురస్కారాలను ఈనెల 27 నుంచి పంపిణీకి శ్రీకారం చుడతామన్నారు.

బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో చిల్డ్రన్స్ పార్కు ఏర్పాటు చేయాలి : డివైఎఫ్ఐ

బద్వేలు మే 26, ప్రభాతవార్త

బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో చిల్డ్రన్స్ పార్క్ ఏర్పాటు కోసం ఆర్డీవో స్థలం కేటాయించి పార్కును ఏర్పాటు చేయాలని డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక బద్వేల్ ఆర్డిఓ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ కేజీయ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ.... బద్వేల్ మున్సిపాలిటీ ఏర్పడి దాదాపు 17 సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు చిల్డ్రన్స్ పార్క్ ఏర్పాటు చేయకపోవడం దారుణం అన్నారు రోజురోజుకు బద్వేల్ పట్టణ జనాభా దృష్ట్యా మున్సిపాలిటీకి కనీస మౌలిక సౌకర్యాలు ఏర్పా టు చేసి బద్వేల్ పట్టణ చిరకాల కోరికను తీర్చా

లైసెన్సు కావాలంటే ప్రైవేటు ఏజెంట్లను కలవాల్సిందే

- మామూళ్ల మత్తులో మదనపల్లి రవాణా శాఖ కార్యాలయం

బి.కొత్తకోట, మే 26, ప్రభాతవార్త:

లైసెన్స్ మంజూరులో నైపుణ్యం గల డ్రైవర్లకు ప్రాధాన్యం ఇవ్వాలని ఎక్కడ అవకతవకలకు చోటు ఉండకూడదని ప్రభుత్వాలు ఎన్నో మార్పులు చేర్పులు తీసుకొచ్చాయి. పారదర్శకంగా ప్రతిభ నైపుణ్యం గల డ్రైవర్లకు లైసెన్సు మంజూరు చేయాలని స్పష్టంగా ఆదేశాలున్నాయి. అయితే మామూళ్లు ఇచ్చే వారికి లైసెన్సులు మంజూరు చేస్తూ లక్షలు గడిస్తున్న అధికారులు మదనపల్లె రవాణా శాఖ కార్యాలయంలో ఉన్నారని పలువురు ఆరోపిస్తున్నారు. మదనపల్లి రవాణా శాఖ కార్యాలయంలో లైసెన్సు మంజూరులో భారీ స్కాం జరుగుతున్నట్లు విస్తృతంగా విమర్శలు ఉన్నాయి. డ్రైవింగ్ లైసెన్సు కోసం వెళ్తే ప్రతి ఒక్కరూ ప్రైవేటు ఏజెంట్ ద్వారా వెళ్లాల్సిందే. నేరుగా వెళ్తే డీఎల్ టెస్ట్‌లో ఫెయిల్ అవుతున్నారు. డ్రైవింగ్‌లో కొన్నేళ్ల అనుభవం ఉన్నా మంచి నైపుణ్యం ఉన్నా రియల్ టెస్ట్‌కు హాజరైతే ఫెయిల్ కావడం పరిపాటిగా మారింది. అదే డ్రైవింగ్ వచ్చినా, రాకపోయినా ప్రైవేటు ఏజెంట్లను ఆశ్రయిస్తే వారి ద్వారా మామూళ్లు ముట్టచెబితే ఆ పేపర్‌పైన పెన్సిల్‌తో కోడ్ నెంబరు రాస్తారు. ఆ ఫైల్ తీసుకెళ్తేనే రవాణా శాఖ కార్యాలయంలో డీఎల్ టెస్ట్ పాస్ అవుతుంది. నిజాయితీగా మంచి నైపుణ్యం కలిగిన పలువురు నేరుగా రవాణాశాఖ కార్యాలయానికి వెళ్లి లైసెన్సుకు దరఖాస్తు చేసుకొని వెళ్తే డీఎల్ టెస్ట్‌లో ఫెయిల్ అవుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలు విషయం ఏమిటని పలువురు ఆరా తీయగా మదనపల్లి రవాణా శాఖ కార్యాలయ అధికారులు ప్రతి మండలం నుంచి ఓ సీక్రెట్ ప్రైవేటు ఏజెంట్లను నియమించుకున్నట్లు తెలుస్తోంది. ఆయా మండలాల నుంచి ఎవరు వెళ్లినా సదరు ఆ ప్రైవేటు ఏజెంటును కలిసి రూ.4వేల నుంచి రూ.6వేలు వరకు ముట్ట చెబితే లైసెన్సు రెండు రోజుల్లో మంజూరవుతుందని పేర్కొంటున్నారు. ఇటీవల ఒక నైపుణ్యం గల అనుభవం ఉన్న డ్రైవర్ నేరుగా స్లాట్ బుక్ చేసుకొని రవాణా శాఖ కార్యాలయానికి హాజరు అయ్యాడు. అయితే టెస్టులో ఫెయిల్ అయినట్లు రవాణాశాఖాధికారులు వెల్లడించారు. ఆశ్చర్యపోయిన అతను అక్కడ కొందరిని ఆరా తీస్తే మీరు ఎన్ని సార్లు టెస్టుకు హాజరైనా ఉపయోగం ఉండదు. ఏజెంట్‌ను కలిస్తే తప్ప ప్రయోజనం శూన్యమని సూటిగా చెప్పడంతో అతను చేసేదేమీ లేక ఓ స్థానిక ప్రైవేటు ఏజెంట్‌ను ఆశ్రయించి కొంత నగదు ముట్టచెప్పి ఆ ఏజెంట్ ఆ పేపరుపై పెన్సిల్‌తో సీక్రెట్ కోడ్ రాసి ఇచ్చాడు. దాన్ని తీసుకెళ్లి ఆ ఆర్టీవో దగ్గరకు వెళ్తే నిమిషాల వ్యవధిలో నువ్వు లైసెన్సుకు అర్హుడవని చెప్పారు. ఇలా రోజు ప్రైవేటు ఏజెంట్ల ద్వారా రవానాశాఖాధికారులకు లక్షలు చేరుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక్కడ రవానా శాఖాధికారుల అనధికార ఆదాయం ఏడాదికి రూ.కోట్లలో ఉంటుందని లెక్క కట్టి మరీ చెబుతున్నారు. ఈ లైసెన్సు ప్రక్రియలో విస్తుపోయే మరో విశేషం ఏమిటంటే అడిగినంత డబ్బులు ముట్టచెబితే డీఎల్ టెస్ట్ కూడా అధికారులే కంప్లీట్ చేసి లైసెన్సు మంజూరు చేస్తున్నారని మరికొందరు చెబుతున్నారు. పారదర్శకంగా డీఎల్ టెస్ట్ నిర్వహించి నైపుణ్యం గల డ్రైవర్లకు లైసెన్సులు మంజూరు చేయాల్సి ఉన్నా దానికి విరుద్ధంగా మామూళ్లకే ప్రాధాన్యత ఇవ్వడం పట్ల పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రవాణాశాఖ ఉన్నతాధికారులు లైసెన్సు మంజూరు ప్రక్రియలో జరుగుతున్న మామూళ్ల బాగోతంపై విచారణ చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

అధికారుల జేబులు నింపుతున్న అధిక లోడ్లు..

అన్నమయ్య జిల్లా సత్య సాయి జిల్లాలలోని వివిధ ప్రాంతాల్లో క్వారీలు అధికంగా ఉన్నాయి. ఈ ప్రాంతాల నుంచి గ్రానైట్‌ను బెంగళూరు, చెన్నై ప్రాంతాలకు తరలిస్తుంటారు. నిర్ణీత లోడ్లు కంటే అధిక టన్నెజ్‌తో మదనపల్లె రవాణాశాఖ కార్యాలయం పరిధిలో గల మార్గాల ద్వారానే అధికంగా వెళ్తుంటాయి. వీటిని పట్టుకొని తగిన జరిమానాలు విధించి ప్రభుత్వ ఖజానాకు నిధులు జమ చేయాలి. అయితే అలా కాకుండా అధిక టన్నెజ్‌తో వెళ్తున్న వాహనాలను గుర్తించి వారి వద్ద నుంచి మామూళ్లు తీసుకొని వదిలి వేయడం మదనపల్లి రవాణాశాఖాధికారులకు అలవాటుగా మారిపోయిందనే విమర్శలు ఉన్నాయి. మరికొన్ని వాహనాల వద్ద నెలసరి మామూళ్లు తీసుకుంటూ వాటికి తనిఖీలే చేయకుండా అధిక టన్నెజ్‌లో వెళ్తున్నా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇలా గ్రానైట్, గూడ్స్ వాహనాల ద్వారా ఎవరూ ఊహించని విధంగా ఆదాయం రవాణా శాఖాధికారులకు గుట్టుచప్పుడు కాకుండా చేరుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. అలాగే కర్ణాటక నుంచి మదనపల్లి మీదుగా తిరుపతి తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రైవేటు బస్సులు, క్యాబ్‌లు, ట్యాక్సీలు నిర్ణీత సంఖ్య కన్నా అధిక సంఖ్యలో ప్రయాణికులనఉ ఎక్కించుకొని వెళ్లడం సాధారణం అయిపోయింది. ప్రమాదాలు జరిగినప్పుడు హడావిడి చేస్తూ కేసులు రాస్తామంటూ చెబుతున్న రవాణాశాఖాధికారులు తరచూ వీటిని ఎందుకు తనిఖీలు చేయరో అంతుపట్టని రహస్యంగా ఉంది. గతంలో రవాణాశాఖాధికారులు వివిధ మార్గాల్లో తరచూఏ తనిఖీలు చేస్తే పరిమితికి మించి ప్రయాణికులను తరలించే అవకాశం ఉండదని పలువురు అభిప్రాయపడుతున్నారు. రోడ్డు ప్రమాదాలు కూడా చాలా వరకు అరికట్టవచ్చని భావిస్తున్నారు. అయితే రవాణాశాఖ అధికారులు మామూళ్ల మత్తులో మునిగిపోయి తనిఖీలు చేయకుండా ఉండడంతో ప్రైవేటు వాహనదారులు పెట్రేగి పోతున్నారు. ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి. రాష్ట్ర రవాణా శాఖ ఉన్నతాధికారులు, ఏసీబీ అధికారులు, మదనపల్లి రవాణా శాఖ కార్యాలయంలో జరిగే అవినీతి అక్రమాలపై ఆరా తీస్తే భారీ కుంభకోణం బయట పడుతుందని విశ్వసనీయ సమాచారం.

విద్యుత్ అంతరాయంపై ఫీజ్ ఆఫ్ కాల్

రాజంపేట అర్బన్, మే 26 ప్రభాతవార్త

ఇఇ చంద్రశేఖర్‌రెడ్డి

విద్యుత్ సమస్యలపై ప్రజలు ట్రాన్స్‌కో ఏర్పాటు చేసిన ఫీజ్ ఆఫ్ కాల్‌ను సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్‌శాఖ ఇఇ ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి కోరారు. విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు రాజంపేట, కోడూరు, ఒంటిమిట్ట సబ్‌డివిజన్‌ల పరిధిలో ఫీజ్ ఆఫ్ కాల్ కేంద్రాలను అందుబాటులోకి తెచ్చినట్లు ఆయన తెలిపారు. పట్టణ, మండల కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం, ఇతర విద్యుత్ సమస్యలపై పరిష్కారం కోసం రాజంపేట పట్టణం సౌత్ ఎఇ 9440811967 నంబరుకు ఫోన్ చేయాలన్నారు. రాజంపేట సబ్‌స్టేషన్‌లో ఫీజ్ ఆఫ్ కాల్ నంబరు 9490615205 నంబరులో సంప్రదించాలన్నారు. ఈ నెంబరు పరిధిలో పాతబస్టాండు, డిబిఎన్‌పల్లి, నూనెవారిపల్లె, వైబిఎన్‌పల్లె, జిఎంసి క్లబ్, బలిజపల్లె రోడ్, ఎస్‌వి నగర్, సాతుపల్లె, గాంధీ నగర్, ఆర్ఎస్ రోడ్డు ప్రాంత ప్రజలు ఎలాంటి విద్యుత్తు సమస్య ఉన్నా పైన పేర్కొన్న నంబరుకు ఫిర్యాదు చేయాలన్నారు. అలాగే సరస్వతిపురం సబ్‌స్టేషన్ పరిధిలో ఫీజ్ ఆఫ్ కాల్ నంబరు 8331089969 పరిధిలో సరస్వతిపురం, జానిబాషాపురం, తుమ్మల అగ్రహారం, టీచర్స్ కాలని, భవానినగర్. రాజంపేట పట్టణం నార్త్ ఎఇ మొబైల్ నంబరు 9491052941 నంబరుకైనా ఫిర్యాదు చేయాలన్నారు. దీని పరిధిలో ఫీజ్ ఆఫ్ కాల్ నంబరు 8331011826 మన్నూరు సబ్‌స్టేషన్‌లో ఉంటుందన్నారు. దీని పరిధిలో మన్నూరు, బ్రాహ్మణవీధి, గొల్లపల్లి, సాయినగర్, ఎర్రబల్లె, శివాజినగర్, ఉష్మాన్‌నగర్, మార్కెట్, బంద్రాళ్లవీధి, బైపాస్‌రోడ్డు, నూనెవారిపల్లె రోడ్డు, సుద్దగుంతలు, రెడ్డివారివీధి, వైఎస్ఆర్‌నగర్, రామ్‌నగర్, బోయపాలెం, ఈడిగపాళెం, పొట్టిశ్రీరాములు వీధి. రాజంపేట గ్రామీణ పరిధిలో తాళ్లపాక సబ్‌స్టేషన్‌లో 9490615208 ఫీజ్ ఆఫ్ కాల్ నంబరు అన్నారు. దీనికింద బోయనపల్లె, తాళ్లపాక, ఎస్.ఎర్రబల్లె ఉంటాయన్నారు. అలాగే డివిజన్ పరిధిలోని ఫీజ్ ఆఫ్ కాల్ నంబర్ల వివరాలు ఇలా ఉన్నాయి.
పుల్లంపేట ఎఇ : 9440811969, ఫీజ్ ఆఫ్ కాల్ నంబరుః 8002958496
పెనగలూరు ఎఇః 9440811968, ఫీజ్ ఆఫ్ కాల్ నంబరుః 9490615213
కోడూరు ఎఇ : 9440811976, ఫీజ్ ఆఫ్ కాల్ నంబరు 9490615216, 833299165.
ఓబులవారిపల్లె ఎఇ : 9440811978, ఫీజ్ ఆప్ కాల్ : 9490615219
చిట్వేలి ఎఇ : 9440811975, ఫీజ్ ఆఫ్ కాల్ : 9490615221
ఒంటిమిట్ట ఎఇ : 9440811971, ఫీజ్ ఆఫ్ కాల్ : 7901627294
నందలూరు ఎఇః 9440811972, ఫీజ్ ఆఫ్ కాల్ : 9490615224
సిద్దవటం ఎఇ : 9440811973, ఫీజ్ ఆఫ్ కాల్ : 9490615226
ఈ నంబర్లలో ఆయా మండలాల ప్రజలు ఫీజ్ ఆఫ్ కాల్‌కు ఫోన్ చేసి విద్యుత్తు సమస్యలపై తెలియజేయవచ్చునని ఇఇ కోరారు.

కారు బోల్తా : 5 మందికి గాయాలు

చిన్నమండెం, మే 26 ప్రభాతవార్త:

రాయచోటి-మదనపల్లె ప్రధాన రహదారిలో దేవగుడిపల్లి గ్రామం విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో శుక్రవారం ఉదయం 5 గంటల సమయంలో ఎపి04పి4928 నెంబర్ గల కారు మదనపల్లె వైపు నుండి రాయచోటి వైపు వెళ్తూ రోడ్డు ప్రక్కన ఉన్న విద్యుత్ టవర్‌ను డీకొని బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న 5 మంది తీవ్రంగా గాయాలయ్యాయి. వారు అక్కడి నుండి రాయచోటి ఆస్పత్రికి వెళ్లినట్లు తెలిసింది. ఈ విషయంపై ఎలాంటి ఫిర్యాదు రాలేదని పోలీసులు తెలిపారు.

డబ్బులు బాకీ విషయమై ఘర్షణ

పులివెందుల, మే 26, ప్రభాతవార్త :

డబ్బులు బాకీ విషయమై గురువారం ఓ సర్వీసింగ్ సెంటర్ వద్ద ఘర్షణ జరిగింది. ఈ సంఘటనలో గణేష్ అనే వ్యక్తికి గాయాలయ్యాయి. పోలీసుల వివరాల మేరకు.. పులివెందుల పట్టణంలో గణేష్ అనే వ్యక్తికి జనార్ధన్ అనే వ్యక్తి డబ్బులు ఇవ్వాల్సి ఉండగా గత కొన్ని రోజుల క్రితం జనార్ధన్ బండిని గణేష్ తీసుకువెళ్లాడని, డబ్బులు కట్టి విడిపించుకునేందు కోసం జనార్ధన్ గౌతమ్ వద్దకు వెళ్లి డబ్బులు తీసుకుని ఇరువురూ సరస్వతి విద్యామందిరం సమీపంలో ఉన్న సర్వీస్‌సెంటర్‌లో గణేష్ దగ్గరికి వెళ్లారన్నారు. అక్కడ మాటా మాటా పెరిగి గౌతమ్ అనే వ్యక్తి తన బండిలో ఉన్న పాత కత్తితో గణేష్‌పై దాడి చేశారు. దీంతో గణేష్‌కు గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం పులివెందుల ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హుసేన్ తెలిపారు.

సలహాదారులు కాదు.. స్వాహాదారులు

వేంపల్లె, మే 26, ప్రభాతవార్త :

వైకాపా ప్రభుత్వం ఒకవైపు ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతూ మరోవైపు అనేకమంది సలహాదారులను నియమిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం ఆక్షేపనీయమని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మైనార్టి సంక్షేమ శాఖకు ఇప్పటికే ఇద్దరు సలహాదారులుండగా మే 18న మరొకరిని, మే 25న ఇంకొకరిని సలహాదారులుగా నియమించడం గర్హనీయమన్నారు. సలహాదారుల నియామకం రాజకీయ పునరావాస పథకంగా వైకాపా నాయకులు, కార్యకర్తలకు ఉపాధిహామీ పథకంగా, జగన్ అస్మదీయులకు దోచిపెట్టే పథకంలా తయారైందని ఆయన మండిపడ్డారు. అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లు ఉందని ఆయన ఎద్దేవా చేశారు.

ప్రభుత్వ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలి

తహసీల్దారు కార్యాలయం వద్ద నిరాహార దీక్ష చేపట్టిన ప్రభుత్వ ఉద్యోగులు

మాట్లాడుతున్న ప్రభుత్వ ఉద్యోగులు, నిరాహార దీక్షలో పాల్గొన్న ఆయా శాఖల ప్రభుత్వ ఉద్యోగులు.

బద్వేలు అర్బన్, మే 26 ప్రభాతవార్త :

ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే ప్రభుత్వం స్పందించి పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్.సూర్యనారాయణ, రాష్ట్ర జనరల్ సెక్రటరి ఆస్కార్ రావు అన్నారు. రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు ఈ నెల 5వ తేదీన చీఫ్ సెక్రటరీకి సమ్మె నోటీసు అందజేసి మరియు కార్యాచరణ ప్రకటించడం జరిగిందని, అందులో భాగంగా శుక్రవారం బద్వేలు తాలూకా స్థాయిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల తాలూకా అధ్యక్షులు హుస్సేనయ్య, కార్యదర్శి పుష్పరాజు అధ్యక్షతన ప్రభుత్వ ఉద్యోగుల న్యాయ పరమైన సమస్యలను పరిష్కరించాలని నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి తాలూకా స్థాయిలో పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్.సూర్యనారాయణ, రాష్ట్ర జనరల్ సెక్రటరి ఆస్కార్ రావు, జిల్లా అధ్యక్షులు రమేష్ బాబు, కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. ముఖ్యంగా సీపీఎస్ రద్దు, ప్రతి నెలా 1వ తారీఖున జీత భత్యాలు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కాంటెండెంట్ వర్కర్ల క్రమబద్ధీకరణ, 11వ పిఆర్‌సి బకాయిలు విడుదల, 12వ వేతన సవరణ 2023 జులై 1న తారీఖున ఇవ్వవలసినప్పటికీ కమీషన్ వేయలేదని మరియు ఉద్యోగులు దాచుకున్న జిపిఎఫ్, ఏపిజిఎల్ఎఫ్ సొమ్మును తమ అకౌంట్లలో జమ చేయాలని, పదవీ విరమణ గావించిన రోజునే రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించడంతో పాటు పలు డిమాండ్లతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సభ్యులు దీక్ష చేపట్టడం జరిగిందన్నారు. దశల వారీగా అక్టోబర్ 31 వరకు వివిధ రూపాలలో నిరసన తెలియజేస్తామని, అవసరమైతే అక్టోబర్ 31వ తర్వాత కూడా సమ్మెలోకి వెళ్ళేందుకు వెనకాడబోమన్నారు. కావున తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపి పెన్షనర్స్ సంఘం అధ్యక్షులు డా॥ మీనాక్షిరెడ్డి, బాలయ్య, ప్రసాద్, బ్రహ్మజి, కత్తి బ్రహ్మయ్య, జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు మాదన విజయకుమార్, సిద్దవటం ఏపిజి అధ్యక్షులు మురళీకృష్ణతో పాటు ఆయా శాఖల ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి తిరునాళ్లకు ప్రత్యేక పూజలు

సుండుపల్లి, మే 26ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలంలోని చిన్నగొళ్లపల్లె పంచాయతీ మర్రిమాను క్రాస్ ఆంజనేయస్వామి తిరుణాల మహోత్సవంలో భాగంగా జిల్లా పరిషత్ ఛైర్మెన్ రాకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజంపేట నియోజకవర్గ నాయకులు యర్రపరెడ్డి, అజంతారాణిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం చిన్నగొళ్లపల్లి సర్పంచ్ రామజయచంద్ర ఆహ్వానం మేరకు హాజరై ప్రత్యేక పూజ లు, అభిషేకాలు, అలంకరణ, మంగళహారతి, తీర్థప్రసాదాలు నిర్వహించారు. రంగు రంగుల విద్యుత్ దీపాలంకరణలతో శ్రీ సీతారాముల పాండరీ భజన చాందిని బండ్లు, బాణసంచా వెలుగులతో అత్యంత వైభవంగా చెక్క భజనలు ఉంటాయని నిర్వాహకులు చిన్నగొళ్లపల్లి సర్పంచ్ రామ జయచంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చంద్రానాయక్ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాల ప్రారంభోత్సవానికి జడ్పీటీసీకి గౌరవం లేదా..?

- ఎంపీ, ఎమ్మెల్యే జడ్పీ ఛైర్మన్ ముగ్గురు సాక్షిగా జడ్పీటీసీకి అవమానం

సంబేపల్లె, మే 26, ప్రభాతవార్త:

ఈనెల 23వ తేదీన మండల పరిధిలోని సంబేపల్లె మండలం గుట్టపల్లి గ్రామం అంకిరెడ్డిగారిపల్లె సచివాలయ భవన సముదాయ ప్రారంభోత్సవంలో శిలాఫలకాలపై సామాన్య కార్యకర్తలకు వాలంటీర్లకు దక్కని కనీస గౌరవం మండల జడ్పీటీసీకి దక్కలేదు. అక్కడ ఏర్పాటు చేసిన శిలాఫలకంలో జడ్పీటీసీ పేరు లేకపోవడం మండల వ్యాప్తంగా స్థానిక నాయకుడి వ్యవహార శైలి కారణమని మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఎంపీ మిథున్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి సమక్షంలో జడ్పీటీసీకి కనీస గౌరవం దక్కకపోవడంతో అవమానం జరిగింది. మహిళా జడ్పీటీసీ అని అయినా ఆలోచన లేకపోవడం జడ్పీటీసీ గొర్ల కవిత ఈవిషయమై జడ్పీ ఛైర్మన్ అమర్‌నాథ్‌రెడ్డికి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయుచున్నట్లు తెలిపారు. టోకాల్‌కు విరుద్ధంగా శిలాఫలకాలపై జడ్పీటీసీ పేరు లేని విషయాన్ని ఎంపీడీవో నరసింహులును వివరణ కోరగా రేపు ఉదయం 8 గంటలకు సచివాలయం ప్రారంభం ఉంది. ఎంపీ మిథున్‌రెడ్డి, జడ్పీ ఛైర్మన్ అమర్‌నాథ్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి వస్తున్నారు మీరు రండి సచివాలయాల ఓపెనింగ్ ఉన్నాయని గుట్టపల్లి స్థానిక సర్పంచ్ తెలపడంతో మేము వెళ్లామని ఆయన తెలపడం జరిగింది. ఈ మేరకు గోర్ల కవితాను వివరణ కోరగా ఆమె జడ్పి ఛైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి, జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేయనున్నట్లు ఆమె తెలిపారు.

మచ్చలేని సేవకులు వాలంటీర్లు

ఎమ్మెల్యే కొరముట్ల, అజయ్‌రెడ్డిలు

రైల్వేకోడూరు రూరల్, మే 26 ప్రభాతవార్త

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన వాలంటీర్‌లు మచ్చలేని సేవకులని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, రాష్ట్ర స్కిల్‌డెవలప్‌మెంట్ ఛైర్మన్ కొండూరు అజయ్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం స్థానిక తహశిల్దారు కార్యాలయ సమావేశం మందిరంలో వాలంటీర్‌లకు వందనం అనే కార్యక్రమాన్ని మండల ఉపాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొరముట్ల, కొండూరు అజయ్‌రెడ్డిలు, మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని అత్యంత ముఖ్యమైన నమ్మకస్తుల్లో వాలంటీర్‌లు అత్యంత విశ్వాసపాత్రులుగా పని చేస్తున్నారని అదేవిధంగా ప్రతి సమస్యకు పరిష్కారాన్ని, పథకాలను అమలు చేయడంలో వాలంటీర్లకు తిరుగులేదని, భూత భవిష్యత్‌లో ముఖ్యమంత్రి నమ్మిన ముఖ్యుల్లో రాష్ట్రంలోని వాలంటీర్లేనని వారు కొనియాడారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో 77 సచివాలయ కేంద్రాలు ఉన్నాయని, ఐదు మండలాలకు పెన్షన్లను 10 కోట్ల రూపాయలకు పైగా ఇస్తున్నామని అన్నారు. వారి కోసం ప్రతినెలా 10 కోట్లు పెన్షన్లను మంజూరు చేస్తున్నారని అన్నారు. 1400 మంది వాలంటీర్‌లు ఉన్నారని, సదా వారిసేవలో ఎప్పటికి వారికి రుణపడి ఉంటామని అన్నారు. ముఖ్యంగా పక్క రాష్ట్రాలైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఉనికి పుచ్చుకుని వారు ఆ పథకాలను అమలు చేసేవిధంగా కృషి చేస్తున్నారని అన్నారు. అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరుపేదల పక్షపాతిగా పనిచేసి ముఖ్యమంత్రి అంటే ఇలా ఉండాలన్నారు. వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి మాట్లాడుతూ వాలంటీర్ల వ్యవస్థ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అంత్యంత విశ్వసనీయ పాత్ర అని, ఎన్ని పనులు చేసినా వాలంటీర్ల రుణం తీర్చుకోలేనిదని, వారి రుణం మరువరానిదని, సదా వారి సేవకు అంకిత భావంతో పనిచేస్తామని అన్నారు. చివరగా ఎమ్మెల్యే కొరముట్ల మాట్లాడుతూ మండల ఉపాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి, హాజరైన ప్రతిఒక్కరికి ప్రేమ విందును ఏర్పాటు చేశారని, ప్రేమ పూర్వకంగా ప్రేమ విందును ఆరగించాలని వారి ఆశీర్వచనాలు ఉండాలని ధ్వజారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాలకు చెందిన ముఖ్యులు వైసిపి నాయకులు చెవ్వు శ్రీనివాసులరెడ్డి, వత్తలూరు సాయికిషోర్‌రెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, ఎంపిడిఒ నాగార్జున, మార్కెట్ కమిటి ఛైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, మైనార్టీ నాయకులు ఎస్.ఎ ముజీబ్, అనంతరం సర్పంచ్‌లు నాయిని హరిక్రిష్ణారెడ్డి, గోపి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, దార్ల చంద్రశేఖర్, శ్రీరామ్‌వినోద్, బత్తల సుబ్రమణ్యం, వైసిపికి చెందిన అతిరథ మహారథులు పాల్గొన్నారు. అనంతరం సేవారత్న, సేవావజ్ర, సేవామిత్ర వాలంటీర్‌లను మెడల్స్‌తో సన్మానించారు.

రక్తదానం మహా ప్రాణ దానం

-అహ్మద్‌భాషా

వైవీయూ, మే 26, ప్రభాతవార్త:

రియాజ్ ఆధ్వర్యంలో రక్తదానం చేస్తున్న దృశ్యం

రక్తదానం చేయడం ద్వారా ఎంతో మందికి ప్రాణ దానం చేసినట్లు అవుతుందని అహ్మద్ భాషా అన్నారు. శుక్రవారం దర్గా టెంపుల్ ఎదురుగా కళా ప్రాంగణం దపంలో రియాజ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని అహ్మద్‌భాషా ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ అన్నదానం, రక్తదాన కార్య క్రమాలు చేయడం ఎంతో పుణ్యం వస్తుందని ప్రతి ఒక్కరు ఇలా మంచి పనులు చేయడం ద్వారా సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. రియాజ్ భవిష్యత్‌లో ఇలాంటి రక్తదాన శిబిరాలు ఎన్నో ఏర్పాటు యువతకు స్ఫూర్తిదాయకం కావాలన్నారు.

పార్టీ సేవల్లో నిమగ్నమైన పంతగాని

రైల్వేకోడూరు రూరల్, మే 26 ప్రభాతవార్త

రాష్ట్ర తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో దివంగతనేత నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఆ రాష్ట్రంలోని రాజమండ్రి నందు ఈనెల 28న జరపతలపెట్టిన మహానాడు కార్యక్రమంలో భాగంగా రైల్వేకోడూరుకు చెందిన పంతగాని నరసింహప్రసాద్ సాంస్కృతిక విభాగంలో పలు కార్యక్రమాలను నిర్వహించేందుకు రాష్ట్ర పార్టీ పిలుపు ఇవ్వడంతో తనదైనశైలిలో మహానాడులో సాంస్కృతిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు పంతగాని అనుచరులు తెలిపారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలోని చిట్వేలి, ఓబులవారిపల్లె, కోడూరు ప్రాంతాలకు చెందిన పంతగాని అనుచరులు మహానాడు కార్యక్రమంలో విస్తృతంగా పనిచేయనున్నట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు, బోండా ఉమా, కడపజిల్లా ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి, పట్టాభి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోడూరు నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర తెలుగు యువత నాయకులు బొక్కసం సునీల్, సూర్యప్రకాష్‌నాయుడు, లారీ సుబ్బరాయుడు, కస్తూరి దినేష్, కూని చంద్ర య్య, అమర్, హరి, చిగురుపాటి

రాష్ట్రవాలీబాల్ బాలుర జట్టు కోచ్‌గా కిషోర్

చిట్వేలి మండల ప్రజలు హర్షం

చిట్వేలి, మే 26 ప్రభాతవార్త

వెస్ట్‌బెంగాల్‌లోని చందే